


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక




సోమవారం 1 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 286 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# వెల్‌కమ్ 2024





### న్యూఇయర్ సంబురం అదుర్స్
### యువత కేరింతలు.. నృత్యాలు నడుమ వేడుకలు
### నూతన ఆశలు, ఆశయాలతో స్వాగతం పలికిన ప్రజలు
### శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎంపీలు, కలెక్టర్లు
### రాజకీయ మార్పులకు కేంద్రంగా నిలిచిన 2023
### కొత్తసంవత్సరం ఎన్నికల నామ సంవత్సరమే..!




హైదరాబాద్, డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)

జీవన చక్రంలో కాలచక్రం గిర్రున తిరిగింది. కష్ట సుఖాలు, మంచి చెడులు, తీపి చేదు అనుభవాలతో 2023 ఇట్టే గడిచిపోయింది. కోటి ఆశల నడుమ 2024 వచ్చేసింది. ఆదివారం అర్ధరాత్రి నుంచే ఉమ్మడి జిల్లావాసులు సంబురాలు ప్రారంభించారు. యువత కేరింతలు కొడుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. అందరి మొబైల్స్‌లో వాట్సాప్, ఫేస్‌బుక్, మెసెంజర్, ఇన్‌స్టాగ్రాంలో 'న్యూఇయర్ శుభాకాంక్షలు' మెసేజెస్ వెల్లువెత్తాయి. ప్రతిఒక్కరూ బంధువులు, స్నేహితులు, సన్నిహితులకు శుభాకాంక్షలు తెలుపుతూ గడిపారు. నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. సామూహికంగా కేక్ కట్ చేసి పంచుకుంటూ, స్వీట్లు తినిపించుకుంటూ సందడి చేశారు. మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి తమ ఇంటి వాకిళ్లను అందంగా అలంకరించారు. కొందరు కొత్త సంవత్సర రెసల్యూషన్స్ పెట్టుకున్నారు. ఒకరు కొత్త సంవత్సర ఆరంభం నుంచి రెగ్యులర్‌గా జిమ్‌కు వెళ్దామని తీర్మానించుకుంటే మరికొందరు లిక్కర్‌కు గుడ్ బై చెబుదామని నిర్ణయం. ఇలా ఒకటేమిటి.. 'మనిషికో బుద్ధి.. జిహ్వాకో రుచి' అని ఎవరి ఆకాంక్షలు వారివి.

**వ్యాపార సముదాయాలు కిటకిట..**

కొత్త సంవత్సరం రాక సందర్భంగ వ్యాపార సముదాయాలు కిటకిటలాడుతూ కనిపించాయి. రెస్టారెంట్లు, హోటల్ కేకలు, కూల్‌డ్రింక్స్, బిర్యానిలపై స్పెషల్ ఆఫర్లు పెట్టి విక్రయించాయి. స్వీట్‌షాపులు, బేకరీల్లో రద్దీ కనిపించింది.

**చర్చీలు, ఆలయాల్లో ప్రార్థనలు**

నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా ఆదివారం రాత్రి చర్చీలు, దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక ప్రార్థనలు, పూజలు చేశారు. బంధువులు, స్నేహితులు, మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.

మిగతా 2లో..

### శ్రీశైలం పరిసరాల్లో చిరుత
# సంచారం



# భారీగా తగ్గిన ధాన్యం కొనుగోళ్లు..

### రికార్డు స్థాయిలో వరిసాగైనా నామమాత్రంగానే సేకరణ
### ఇప్పటివరకు 44 లక్షల టన్నులు పూర్తి
### మరో ఐదారు లక్షల టన్నులు వచ్చే అవకాశం
### ఈసారి 50 లక్షల టన్నుల లోపేనని అంచనా
### నిరుడు 64 లక్షల టన్నుల వద్ద కొనుగోలు
### ఎక్కువభాగం కొనేసిన మిల్లర్లు, వ్యాపారులు



హైదరాబాద్, డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో వానకాలం సీజన్ (2023-24) ధాన్యం కొనుగోళ్లు భారీగా తగ్గాయి. ఈ సీజన్‌లో పౌరసరఫరాల శాఖ ఇప్పటివరకు 44 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. నిరుడు ఇదే సమయానికి సుమారు 60 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, సీజన్ ముగిసేనాటికి 64.30 లక్షల టన్నులు కొనుగోలు చేయడం విశేషం. రాబోయే రోజుల్లో మరో 5 లక్షల టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు. దీంతో ఈ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లు 50 లక్షల టన్నులకే పరిమితం అవుతాయనే అంచనాలు ఉన్నాయి. గత సంవత్సరంతో పోల్చుకంటే ఈసారి ధాన్యం కొనుగోళ్లు దాదాపు 14-15 లక్షల టన్నులు తక్కువగా ఉంటాయని భావిస్తున్నారు. ఈ ఏడాది ప్రైవేట్ వ్యాపారులు, మిల్లర్లు అధికమొత్తంలో ధాన్యం కొనుగోలు చే యడమే ఇందుకు కారణమని పౌరసరఫరాల శా...

మిగతా 2లో..

# నూతన ఏడాదికి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్



హైదరాబాద్, డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం 'రైతు మహిళ యువత నామ సంవత్సరం'గా సంకల్పం తీసుకున్నామని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని సీఎం రేవంత్ వెల్లడించారు. కాగా, కొత్త ఏడాది సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..'మీ అందరి సహకారంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. నిర్బంధాలు,

మిగతా 2లో..

# ఎగవేతకే సాగదీత

2లో..



- -ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌తో కాలం వెళ్లదీసే ప్రయత్నం
- -ఎన్నికల కోడ్ సాకుతో గ్యారెంటీల ఎగవేతకు ప్రయత్నం
- -ఫిబ్రవరిలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం
- -అప్పటిదాకా దరఖాస్తుల పేరుతో సాగదీసేందుకు ఎత్తులు
- -నిరుద్యోగ భృతిలాగే హామీలను ఎగవేసే ఆలోచన: హరీశ్
- -డిసెంబర్ 9నే రైతుభరోసా, రుణమాఫీ ఇస్తామని ఇవ్వలేదు
- -పింఛన్లు, 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్తు హామీ నెరవేర్చలేదు
- -ప్రణాళికే లేకుండా జాబ్ క్యాలెండర్ ఎలా సాధ్యం?




# ఎగవేతకే సాగదీత

**హైదరాబాద్, డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)**

లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చేవరకు కాలయాపన చేస్తూ ఆరు గ్యారెంటీలను ఎగవేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. కాలయాపనతో దాటవేయాలని, ఆ తర్వాత హామీలను ఎగవేయాలని, కొన్నింటిలో కోతలు విధించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంతో హరీశ్‌రావు మీడియాతో చిట్‌చాట్ చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై ప్రజల్లో అనేక సందేహాలు నెలకొన్నాయని తెలిపారు. వందరోజుల సమయం ఉంది కదా? ఇప్పుడే తొందరెందుకని కాలయాపన చేస్తున్నారని, ఫిబ్రవరిలోనే లోక్‌సభ ఎన్నిక షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నదని చెప్పారు. ప్రస్తుతం ప్రజాపాలన దరఖాస్తులు తీసుకునే విధానం చూస్తే ఆరు గ్యారెంటీల ఎగవేతలో భాగమేననే సందేహం కలుగుతున్నదని అన్నారు. 'ఏ పథకమైనా ముందు జీవో ఇవ్వాలి. విధివిధానాలు ఖరారు చేయాలి.

ఆ తర్వాతే దరఖాస్తులు స్వీకరించాలి. కానీ.. రాష్ట్ర చరిత్రలో ఎటువంటి విధివిధానాలు లేకుండా దరఖాస్తులు స్వీకరించడం ఇదే తొలిసారి. మార్గదర్శకాలుంటే ఏ పథకానికి ఎవరు దరఖాస్తు చేయాలో? ఎలా దరఖాస్తు చేయాలో? స్పష్టత ఉండేది. రేషన్‌కార్డుకు ఎలా దరఖాస్తు చేయాలో తెలియక ప్రజల అవస్థలు పడుతున్నారు. ఆధార్ అప్‌డేట్, కేవైసీలు అవసరమే లేదు. కానీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రజలు ఆన్‌లైన్ సెంటర్ల వద్ద క్యూ కడుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తులు, ఆన్‌లైన్, పరిశీలన, అర్హుల జాబితా ప్రకటన, అమలు.. ఇలా కాలయాపన చేస్తూ చిన్నగా లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చేవరకు నెట్టుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు ఆందోళనలో ఉన్నారు. లోక్‌సభ షెడ్యూల్ వచ్చేవరకు కాలయాపన చేసి, అ తర్వాత 100 రోజుల్లోనే అమలు చేద్దామని అనుకుంటే, ఇంతలోనే ఎన్నికల కోడ్ వచ్చిందని చెప్తారు' అని పేర్కొన్నారు.

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌తో కాలం వెళ్లదీసే ప్రయత్నం

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు ఫిబ్రవరి రెండోవారంలోనే పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టే అవకాశం ఉన్నా.. ప్రభుత్వం మాత్రం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పెట్టి కాలం వెళ్లదీసే ప్రయత్నం చేస్తారేమో హరీశ్‌రావు సందేహం వ్యక్తంచేశారు. 'బడ్జెట్ పెడితే ఏ పథకానికి ఎంత బడ్జెట్ కేటాయించారో స్పష్టంగా చెప్పాల్సి వస్తుంది. అప్పుడు ఏయే పథకాలు ఎంతమేరకు అమలు చేస్తారో క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నది. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడితే హామీల ఎగవేతే అని అర్థం చేసుకోవాలి. వందరోజుల్లో నిజంగానే అమలు చేయాలనే చిత్తశుద్ధి ఉంటే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టి దానికి స్పష్టమైన జీవోలు ఇచ్చేస్తే ఆన్‌గోయింగ్ కింద ఆ పథకాలు ఎన్నికల కోడ్ పరిధిలోకి రావు. ఉద్యోగ నోటిఫికేషన్ల తేదీలను కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో స్పష్టంగా చెప్పారు. జాబ్ క్యాలెండర్‌పై మాత్రం ఇప్పటికీ స్పష్టతే లేదు. ఫిబ్రవరి 1వ తేదీన గ్రూప్-1 నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. ఆ దిశగా ప్రయత్నాలైతే చేయడం లేదు' అని విమర్శించారు.

యాసంగిలోనైనా వరికి బోనస్ ఇవ్వాలి

వరి అమ్మొద్దని, డిసెంబర్‌లో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.500 బోనస్ ఇచ్చి మరీ కొంటామని కాంగ్రెస్ చెప్పిందని, కానీ.. కొనలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఇప్పుడు యాసంగి పంట మార్చి, ఏప్రిల్ నెలల్లోనే చేతికి వస్తుందని, యాసంగినైనా బోనస్‌తో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 'యాసంగి బోనస్‌పై ఎన్నికల షెడ్యూల్ రాకముందే జీవో ఇవ్వాలి. రైతులకు రూ.500 అదనంగా వస్తే ఎన్నికల కోడ్ వచ్చినా మేం కాంగ్రెస్‌లాగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి ఆపబోము. రూ.500 బోనస్‌తో వరి కొనుగోలు చేయకపోతే సరిహద్దు జిల్లాల్లోని పంటనంతా పక్క రాష్ట్రాల దళారులు కొనుక్కుని వెళ్లే ప్రమాదం ఉంటది. ఫిబ్రవరి మూడో వారంలోనే వరికి బోనస్‌పై ఉత్తర్వులివ్వాలి. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎకరాకు 13 క్వింటాళ్లు మాత్రమే కొనేవారు. తెలంగాణలోనైనా రైతులపై కాంగ్రెస్ చిత్తశుద్ధిని చాటుకోవాలి. మా ప్రభుత్వంలో ప్రతిరోజూ ఎంత రైతుబంధు వేశామో లెక్కలతో సహా చెప్పేవాళ్లం. ఇవాళ ఆ పరిస్థితి లేదు. రైతుబంధు ఇంకెప్పుడు పడుతుందని రైతులు ఎదురుచూస్తున్నారు.

శ్వేతపత్రమా? హామీల ఎగవేత పత్రమా?

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఇచ్చింది శ్వేతపత్రమా? లేకపోతే హామీల ఎగవేత పత్రమా? అని హరీశ్‌రావు నిలదీశారు. రాష్ట్ర అప్పు రూ.3.90 లక్షల కోట్లని శ్వేతపత్రంలో చెప్పారు. ఈ ఏడాది మార్చి వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోయే అప్పులను కూడా కలిపి బీఆర్ఎస్ ప్రభుత్వ ఖాతాలో వేశారు. గత నెలలో ప్రభుత్వం రూ.1,400 కోట్లు అప్పు చేసింది. రాబోయే మూడు నెలల్లో రూ.13,000 కోట్లు తీసుకోబోతున్నది. అవన్నీ కూడా కేసీఆర్ సర్కారు ఖాతాలోనే వేశారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.3.75 లక్షల కోట్లే. బయటికి మాత్రం రూ.7 లక్షల కోట్ల అప్పు ఉన్నదని అసత్య ప్రచారం చేస్తున్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. మ్యానిఫెస్టోలోనూ పెట్టారు. కానీ, నిండుసభలో భట్టి విక్రమార్క తమ మ్యానిఫెస్టోలో నిరుద్యోగ భృతి లేదని పచ్చి అబద్ధాలు చెప్పారు. లంకెబిందెలు లేవని చెప్పడం దాటవేత, ఎగవేత, కోతల ప్రణాళికల్లో భాగమే. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని లంకెబిందెలు ఇచ్చి వెళ్లింది?' అని నిలదీశారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ఉల్లంఘనలు

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. నర్సాపూర్, జనగామ, హుజూరాబాద్, సంగారెడ్డి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గౌరవం ఇవ్వకుండా.. ఓడిపోయిన కాంగ్రెస్ నేతలకు అధికారులు ఆహ్వానాలు పంపుతున్నారని మండిపడ్డారు. 119 మంది ఎమ్మెల్యేలను సమాన దృష్టితో చూస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పారని, కానీ ఇప్పుడేం జరుగుతున్నదని ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రొటోకాల్ ఎక్కడా ఉల్లంఘించలేదని తెలిపారు. 'వాహనాలను దాచిపెట్టారని సీఎం స్థాయి వ్యక్తి మాట్లాడటం సరికాదు. ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన వాహనాలను దాచడం ఉంటుందా? బుల్లెట్ ప్రూఫ్ కోసం వాహనాలు ఎవరైనా విజయవాడకు పంపాల్సిందే. వేరే రాష్ట్రాలు సైతం విజయవాడలోనే ఆ పనులు చేయిస్తాయి. కేసీఆర్ ప్రభుత్వం కొనుగోలు చేసి వాహనాలను సీఎం వాడుకోరా? ప్రభుత్వం వాడుకోదా? ప్రగతిభవన్‌లో బుల్లెట్ ప్రూఫ్ బాత్‌రూమ్‌లు ఉన్నాయని, 150 గదులున్నాయని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అదే భవన్‌లో ఉంటున్నారు. అవన్నీ ఉన్నాయో లేదో వారే చెప్పాలి' అని డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికలకు తమ వ్యూహాలు తమకు ఉన్నాయని స్పష్టం చేశారు. జనవరి 3వ తేదీ నుంచి పార్లమెంట్ ఎన్నికలపై సన్నాహక సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.

రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ ఎంతమందికి వచ్చింది?

ఆరు గ్యారెంటీల్లో రెండు అమలు చేశామంటూ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదని హరీశ్‌రావు మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల్లో 13 హామీలు ఇచ్చారని, అందులో రెండు హామీలను మాత్రమే అమలు చేశారు తప్ప రెండు గ్యారెంటీలు మొత్తం అమలు చేయలేదని అన్నారు. ఆరోగ్య శ్రీ విషయంలోనూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. 'రాష్ట్రంలో రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ ఇంతవరకు ఎంతమందికి వర్తింపజేశారు. రూ.10 లక్షలు ఏయే జబ్బులకు అనేదానిపై స్పష్టతేలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే అవయవ మార్పిడికి రూ.11.50 లక్షలు కూడా ఇచ్చేవాళ్లం. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులన్నీ నాడే తెలుసు. కానీ.. అప్పుడేమో ఆరు గ్యారెంటీలిచ్చి, ఇప్పుడు అప్పులని కొత్త డ్రామాలు ఆడుతున్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్ల స్థలాల విషయంలోనూ క్లారిటీ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9 నుంచి వరికి బోనస్, రూ.2 లక్షల రుణమాఫీ, ఆసరా పింఛన్ల పెంపు, 200 యూనిట్లు ఫ్రీ విద్యుత్తు ఇస్తామని చెప్పారు. కానీ అందులో ఒక్కటీ అమలు చేయలేదు' అని విమర్శించారు.

# శ్రీశైలం పరిసరాల్లో చిరుత సంచారం

**హైదరాబాద్, డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)**

శ్రీశైలం పరిసరాల్లో మరోసారి చిరుతపులి సంచారం కలకలం రేపింది. శనివారం రాత్రి రింగ్‌రోడ్డు సమీపంలో ఉన్న చెట్ల పొదల్లో ఓ ఆవును చిరుతపులి చంపేసిందని తెలిసింది. అదేరాత్రి సమీపంలోని రత్నానందస్వామి ఆశ్రమం వద్ద ఉన్న హోమగుండం వద్ద ఓ గోడపై చిరుతపులి కూర్చొని ఉండటాన్ని చూసిన పలువురు భక్తులు, స్థానికులు తమ ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీశారు.

ఇవి వైరల్ అయ్యాయి. వరుస సెలవులు రావడంతో చాలామంది శ్రీశైలం దేవస్థానానికి తరలివస్తున్నారు. చిరుతపులి సంచారంతో స్థానికులు, పర్యాటకులు తీవ్ర భయాందోళనతో ఉన్నారు. శ్రీశైలంలో రోజురోజుకూ చిరుత పులుల సంచారం పెరుగుతుండటం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్నది. చిరుతపులుల సంచారంపై తాము ఎన్నిసార్లు ఫిర్యాదులు ఇచ్చినా ఫారెస్ట్ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.

# వెల్‌కమ్ 2024

హీట్ ఎక్కించిన అసెంబ్లీ ఎన్నికలు

2023 చరమాంకంలో అసెంబ్లీ ఎన్నికలు హీట్ ఎక్కించాయి. రాజకీయ పరిణామాలు ఎవరూ ఊహించని రేంజ్‌లో తారుమారయ్యాయి. 2023 కొందరు నాయకులకు సంతోషంతో పాటు పదవులు మిగల్చగా కొందరికి నిరాశ మిగిల్చింది. 'బెటర్ లక్ టు నెక్స్ టైమ్' అంటూ బై చెప్పింది. ఇదే స్థాయిలో ఇతర నేతలకు గెలుపును కట్టబెట్టి తీపి జ్ఞాపకాలను అందించింది. ఇక కొత్త సంవత్సరంలో మరోసారి పొలిటికల్ హీట్ మొదలు కానున్నది. ఈ ఏడాది ఆరంభంలోనే ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నది. మరోవైపు పార్లమెంట్ ఎన్నికలకు కూడా. ఆ తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. నూతన సంవత్సరం ఆరంభం నుంచి ఆరు నెలల పాటు ఎన్నికల కొలాహలం మధ్య సగం సంవత్సరం ముగియనున్నది. ఇవి కాకుండా ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా లభించే పదవులు, కార్పొరేషన్, నామినేటెడ్ పదవుల కోసం ఎదురు చూసే రాజకీయ నాయకుల అదృష్టం తేలనున్నది. వెరసి.. 2024 ఎన్నికల నామ సంవత్సరమే..!

## ఆరుతడికి ప్రాధాన్యమివ్వండి

**రైతులకు మంత్రి పొన్నం సూచన**

**ఎల్ఎండీ నుంచి నీటి విడుదల**



తిమ్మాపూర్, డిసెంబర్ 31: ఆరుతడికి ప్రాధాన్యమివ్వాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులను కోరారు. ఆదివారం ఆయన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ పమేలా సత్పతి, ఈఎన్సీ శంకర్‌తో కలిసి లోయర్ మానేరు జలాశయం నుంచి కాకతీయ కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. ఎల్ఎండీ నుంచి సూర్యాపేట జిల్లా వరకు నీటిని అందిస్తామని తెలిపారు. ఎల్ఎండీలో ప్రస్తుతం 19 టీఎంసీలకుపైగా, మిడ్ మానేరులో 23 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు చెప్పారు. వీటిలో తాగు నీటి అవసరాలకు పోను సాగు నీటి అవసరాలకు 29 టీఎంసీలను అందజేస్తామని తెలిపారు. కాకతీయ కాలువ 146-284 కిలో మీటర్ల వరకు మొదటి విడతలో 5 లక్షల ఎకరాలు, 284-346 కిలోమీటర్ల వరకు 3.98 లక్షల ఎకరాలు మొత్తంగా 9 లక్షల ఎకరాలకు నీటినందిస్తామని చెప్పారు. పొలాలకు నిరాటంకంగా నీరందాలంటే ఆరుతడి పంటలను సాగుచేయాలని కోరారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి వాణిజ్య పంటలు వేసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల విషయంలో ప్రభుత్వం కటువుగా వ్యవహరిస్తుందని అన్నారు.

# భారీగా తగ్గిన ధాన్యం కొనుగోళ్లు..

అధికారులు భావిస్తున్నారు. అక్టోబర్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించిన పౌరసరఫరాల సంస్థ.. ఇప్పటివరకు ఎనిమిది లక్షల మంది రైతుల నుంచి సుమారు రూ. 9,500 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసింది. ఇప్పటికే రూ.8,500 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయగా మరో రూ.1,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్టు సమాచారం.

రికార్డు వరి సాగు.. అయినా తగ్గిన కొనుగోళ్లు

వాస్తవానికి ఈ వానకాలంలో ఆల్‌టైం రికార్డు స్థాయిలో వరి సాగైంది. 65 లక్షల ఎకరాల్లో వరినాట్లు పడ్డాయి. దీంతో సుమారు 1.4 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఇందులో సగం ధాన్యం మిల్లర్లు, ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేస్తారని, మరికొంత ధాన్యాన్ని రైతులు తమ వద్దే నిల్వ చేసుకుంటారని భావించిన పౌరసరఫరాల సంస్థ.. దాదాపు 70 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి వస్తుందని అంచనా వేసింది. కానీ ఇందుకు విరుద్ధంగా ఇది 50 లక్షల టన్నుల వద్దే ఆగిపోతుండటం గమనార్హం.

మిల్లర్ల కొనుగోలు జోరు

ఈ సీజన్‌లో ఉత్పత్తి అయిన ధాన్యంలో ఎక్కువ భాగాన్ని మిల్లర్లు కొనుగోలుచేసినట్టు తెలుస్తున్నది. సాధారణంగా వానకాలం సీజన్‌లో దాదాపు 40 లక్షల టన్నుల వరకు మిల్లర్లు, ప్రైవేట్ వ్యాపారులే కొనుగోలు చేస్తుంటారు. ఈసారి దాదాపు 70 లక్షల టన్నుల ధాన్యం మిల్లర్లు కొనుగోలు చేసినట్టు సమాచారం. దీని వెనుక ఆసక్తికర కారణం కనిపిస్తున్నది. గతంలో పౌరసరఫరాల సంస్థ సీఎమ్మార్ కోసం ఇచ్చిన ధాన్యంలో సుమారు 30 లక్షల టన్నులు మిల్లర్ల వద్దే ఉన్నది. ఈ ధాన్యాన్ని మిల్లర్లు సొంత అవసరాలకు వినియోగించుకున్నట్టు తెలిసింది. దీంతో ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎమ్మార్‌ను సమకూర్చేందుకు రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేసినట్టు సమాచారం. ఒకవేళ ఇప్పుడు కొనుగోలు చేయలేని పక్షంలో ప్రభుత్వం నుంచి ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉన్నదనే గ్రహింపుతో మిల్లర్లు పోటీపడి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశారని భావిస్తున్నారు.

వరి సాగు విస్తీర్ణం 65 లక్షల ఎకరాలు

ఉత్పత్తి అంచనా 1.4 కోట్ల టన్నులు
ఇప్పటివరకు కొనుగోలు చేసింది 44 లక్షల
టన్నులునిరుడు ఇదే సమయానికి 60 లక్షల టన్నులు
కొనుగోలు చేసిన ధాన్యం విలువ రూ. 9,500 కోట్లు
రైతులకు చెల్లించిన మొత్తం రూ. 8,500 కోట్లు
పెండింగ్ బిల్లులు రూ. 1,000 కోట్లు

# నూతన ఏడాదికి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

ఇనుప కంచెలను తొలగించాం. పాలనలో ప్రజలను భాగస్వాములను చేశాం. ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పౌరులకు స్వేచ్ఛ ఉంటుందన్న హామీని నిలబెట్టుకున్నాం. ఆరింటిలో రెండు గ్యారెంటీలు అమలు చేశాం. కొత్త ఏడాదిలో మిగతా గ్యారెంటీల అమలుకు సిద్ధంగా ఉన్నాం. అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమం అందాలి.అభివృద్ధిలో రాష్ట్రం అగ్రభాగాన ఉండాలి అన్నది మన ప్రభుత్వ ఆకాంక్ష. యువత భవిత మాకు ప్రాధాన్యం.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు అందించి.. వారి భవిష్యత్‌కు గ్యారెంటీ ఇచ్చే దిశగా ఆలోచన చేస్తున్నాం. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు సమూల ప్రక్షాళనకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రైతుల విషయంలో ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నాం. ఈ నూతన సంవత్సరం 'రైతు మహిళ యువత నామ సంవత్సరం'గా సంకల్పం తీసుకున్నాం. గత పాలనలో స్తంభించినపోయిన పాలన వ్యవస్థ సమూల ప్రక్షాళనకు సంకల్పించాం. ప్రజా పాలనకు అనుగుణంగా వ్యవస్థల పునర్ వ్యవస్థీకరణ జరుగుతోంది. ప్రజల గోడు వినేందుకు ప్రజా భవన్‌లో ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. కార్యనిర్వాహక వ్యవస్థలో మానవీయత జోడించే ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వంలో చిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిపుష్ఠం చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. ఆర్థిక, విద్యుత్ రంగాలలో వాస్తవ పరిస్థితులను శ్వేతపత్రాల ద్వారా మీ ముందు ఉంచాం. త్వరలో సాగునీటి రంగంలో జరిగిన అవినీతిపై కూడా శ్వేతపత్రంతో వాస్తవాలు వెల్లడిస్తాం. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకుంటామని, దోపిడీకి గురైన తెలంగాణ ప్రజల సంపదను తిరిగి రాబడతామని మాట ఇచ్చాం. ఆ దిశగా చర్యలు మొదలు పెట్టాం. పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల కోసం లక్షల మంది అర్హులు పదేళ్లుగా ఎదురు చూశారు.

అతి త్వరలో వారి ఆశలు ఫలిస్తాయి.


అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయి. అధికారం కోల్పోయిన దుగ్ధ, ఈర్ష్యతో కొందరు అధములు చేసే తప్పుడు ప్రచారాలు, అసత్య ప్రకటనలతో గందరగోళపడవద్దు. ఇది గత పాలన కాదు.. జన పాలన. ప్రతీ పౌరుడు ఈ ప్రభుత్వాన్ని చేరుకునేందుకు 24 గంటలు ద్వారాలు తెరిచే ఉంటాయి. అమరులు, ఉద్యమకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. తెలంగాణ ఉద్యమకారులపై నమోదైన కేసుల వివరాలు సేకరిస్తున్నాం. ఆ కేసుల నుండి విముక్తి కల్పించే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది.

ఆటో కార్మికులు, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చాం. జర్నలిస్టుల సంక్షేమం పట్ల మన ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. త్వరలో వాళ్ల సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. కవి దాశరథి కలం నుండి జాలువారిన విధంగా నా తెలంగాణ కోటి రతనాల వీణగా.. కోట్లాది ప్రజల సంక్షేమ వాణిగా.. అభివృద్ధిలో శిఖరాగ్రాన నిలవాలని ఆకాంక్షిస్తూ.. ఈ నూతన సంవత్సరంలో ప్రతీ పౌరుడి ఆకాంక్షలు నెరవేరాలని, తెలంగాణలోని ప్రతీ గడపన సౌభాగ్యం వెల్లివిరియాలి. ప్రతీ ఇంటా వెలుగులు నిండాలని మనసారా ఆకాంక్షిస్తూ.. అందరికీ మరొక్కసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు' తెలిపారు.

# 2 రోజులు తీవ్ర చలి

**పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్**


**వాతావరణ శాఖ**



**హైదరాబాద్, డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో మరో రెండు రోజులు చలి తీవ్రత మరింత పెరగనున్నదని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నది. ఉత్తర, ఈశాన్య దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా రాష్ట్రంలో 10 డిగ్రీలకు తగ్గిందని వివరించింది. చలి తీవ్రత దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించింది. ఆరోగ్య సూత్రాలు పాటించాలని పేర్కొన్నది.



# ప్రైవేట్ వర్సిటీల చట్టాన్ని పునఃసమీక్షించాలి

డబ్బున్నవాడికే చదువు అందుతున్నది
25% లోకల్ రిజర్వేషన్లకు అవకాశం లేదు
ఫ్రీ బస్ జర్నీతో మహిళల్లో ఆత్మవిశ్వాసం: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల, డిసెంబర్ 31 (నమస్తే తెలంగాణ): ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్టాన్ని పునఃసమీక్షించాలని సీఎం రేవంత్‌రెడ్డికి పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి విజ్ఞప్తిచేశారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట మల్లన్న ఆలయంలో ఆదివారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్టాన్ని తెచ్చి కొత్త విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు అవకాశం కల్పించిందని అన్నారు. వీటిలో విద్యాభ్యాసం చేసే వారిలో 25 శాతం తెలంగాణ స్థానికులకు, 75 శాతం ఓపెన్ క్యాటగిరీగా అవకాశం కల్పించారని చెప్పారు. దేశంతోపాటు విదేశాల్లోని వారు సైతం ఈ 75 శాతం కోటాలో అడ్మిషన్లు పొందేందుకు వీలున్నదని తెలిపారు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్ట నిబంధనలు చూస్తే డబ్బునోడికే చదువు అన్నట్టుగా పరిస్థితి తయారైందని అన్నారు. స్థానికత అంశంపై జరిగిన పోరాటం ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో స్థానికతకు చోటులేకుండా పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రైవేట్ వర్సిటీల్లో 25 శాతం స్థానిక కోటాలో మాత్రమే రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని, 75 శాతం కోటాలో రిజర్వేషన్లు అమలు కావడం లేదని వెల్లడించారు. ఈ చట్టంపై సమీక్ష నిర్వహించి, మార్పులు తేవాలని రేవంత్‌రెడ్డిని కోరారు. ప్రైవేట్ వర్సిటీల్లో 75 శాతం కోటాను లోకల్‌కు కేటాయించి, 25శాతం కోటాను ఓపెన్ కోటాగా మార్చాలని సూచించారు.

అలా చేసినప్పుడే బడుగు, బలహీనవర్గాలు, మహిళలకు మేలు జరుగుతుందని తెలిపారు. ప్రైవేట్ యునివర్సిటీల్లోని ఉద్యోగాల్లో సైతం 75 శాతం ఉద్యోగాలు తెలంగాణ వారికి కేటాయించేలా చూడాలని కోరారు. అధికారం చేపట్టిన 48 గంటల్లోనే తమ పార్టీ రెండు గ్యారెంటీలను అమలు చేసిందని చెప్పారు. మహిళలకు ఉచిత ప్రయాణం మహిళల్లో ఆత్మవిశ్వాసం కల్పించేందుకు ఉద్దేశించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2వేల రూపాయల పెన్షన్‌ను 4 వేలకు.. రైతుభరోసా కింద 10 వేల పంట సాయాన్ని రూ. 15వేలకు పెంచబోతున్నదని చెప్పారు. ఏ పథకం వర్తించని ఆడబిడ్డలకు రూ.2500 ఆర్థిక సాయం అందజేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. కొత్త రేషన్‌కార్డులను కూడా జారీ చేస్తామని చెప్పారు. సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులకు టైమ్ లిమిట్ లేదని వెల్లడించారు. ఉద్యోగాల కల్పనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖపై సమీక్ష నిర్వహించి, ప్రతి హ్యాబిటేషన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని నిర్ణయించడం సంతోషకరం, శుభపరిణామం అని పేర్కొన్నారు.



# ఏజెన్సీలో ఆదర్శ గురువు డి ఎల్ రెడ్డి







మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన ఏజెన్సీ ప్రాంతాలలో 1970 నుండి 1990 కాలంలో కనీస విద్యా వకాశాలు గాని, ప్రభుత్వ బడు లు గాని చాలా అరుదుగా ఉ న్నాయి. 1955 నుంచి 1970 మధ్య ఏకోపాధ్యాయులతో ' పెద్దబాల శిక్ష ' చదువుల నుంచి 1974 లో ప్రాథమిక పాఠశాల లు ఎక్కడో ఒకచోట ప్రారంభిం చబడ్డాయి. పాఖాల కొత్త గూడ మండలం దట్టమైన అడవిలోకి ఆదివాసులకు చదువు చెప్పడానికి 1977 లో అడుగుబెట్టారు ఓ మాష్టారు, తమ బ్రతుకు దెరువు మాత్రమే తెలిసిన ఆదివాసులు చదువే మిటని అమాయకంగా ఆలో చించడం, కొందరైతే బడి అంటే బయపడటం అనేది అప్పటి పరిస్థితుల ప్రభావమే! రజాకా ర్లు అంటే భయపడే ఆ రోజుల్లో బడికి వెళ్ళాలంటే మరో భ యం ఆ భయాన్ని తొలగించ డానికేమో ప్రత్యామ్నాయం అన్నట్లు ఐ.టి.డి.ఏ ద్వారా నియమించబడిన ఒక మాస్టా రి అరంగేట్రం.ఆ పెద్ద సారే డి. ఎల్. రెడ్డి. ఐటిడిఏ– ఏటూ రు నాగారం ఆధ్వర్యంలో నియ మింపబడిన డి.ఎల్ రెడ్డి గ్రా మంలో కలియతిరుగుతూ అతి కొద్ది మంది విద్యార్థులతో ఒక బడిని నిర్మించారు,ఇలా తన ఉద్యోగ సర్వీసునంతా ఏజెన్సీకి అంకితం చేయడంతో ఆయన కు 2000 సంవత్సరంలో జాతీ య ఉత్తమ ఉపాధ్యాయ అవా ర్డు రాష్ట్రపతి కె.ఆర్ నారాయ ణన్ చేతుల మీదుగా స్వీకరిం చే అవకాశం లభించింది. దీని తో ఏజెన్సీ కొత్తగూడెం పేరును ఢిల్లీ వరకు విన్పించారు,డి ఎల్ రెడ్డి,ఆదివాసీల తొలి గురువు గా పేరొందిన దేవరపు లూర్త్ రెడ్డి జఫర్ గడ్ మండలం ఇమ్మ త్ నగర్ లో చిన్నమ్మ, కస్పారెడ్డి దంపతులకు 1950, జనవరి 1న జన్మించారు. 1977, జూన్ 13న కొత్తగూడెం గిరిజన ఆశ్ర మ పాఠశాలలో ఎస్జీటీ గా ని యమింపబడిన డి. ఎల్. రెడ్డి కేవలం మూడు నెలల్లోనే స్కూ ల్ అసిస్టెంట్ హోదాలో పదోన్న తి పొందారు. ప్రధానోపాధ్యా యుడిగా విధులు నిర్వర్తిస్తూనే విద్యార్థులకు జీవశాస్త్రం బోధిం చేవారు. జీవశాస్త్రంతో పాటు జీవన నైపుణ్యాలు, నైతిక విలు వలు, స్వీయ గౌరవం, క్రమ శిక్ష ణ, వృత్తి నైపుణ్యం వంటివి బోధించడం ఆ మాష్టారు ప్రత్యే కత. ఆయన ఏజెన్సీలోకి ప్రవే శించాక బడికి సరిపోయే విద్యా ర్థులు లేని పరిస్థితుల్లోనూ గ్రామ పెద్దల సహకారంతో ఇంటింటికి తిరిగి విద్యార్థులను కూడగట్టారు. విద్యార్థులకు ' పుస్తకాలు, బట్టలు, భోజనం, కాస్మోటిక్స్ ఉచితంగా ఇస్తాం” అని చెప్పటంతో హాస్టల్లో నమో దు శాతం పెరిగింది. పదవ తరగతి విద్యార్థుల సౌకర్యార్థం 1989 లో స్వీయ పరీక్షా కేంద్రా న్ని మంజూరీ చేపించారు.198 7 లో ఆయన గెజిటెడ్ ప్రధా నోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన అనంతరం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏకంగా పదిహేను వందల మంది వరకు చదువుకునేలా చైతన్యం కలిగించారు. ఆయన సహచరి ఉపాధ్యాయిని ఐన మేరి మేడం సహకారంతో అనేక మంది పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారు. మేరీ కూడా ఇంచార్జి హెచ్ ఎం హో దాలో పనిచేయడంతో వీరిద్దరి వృత్తి భాగస్వామ్యంలో చదు వుకున్న సుమారు 200మంది ఉద్యోగాలు సాధించారు,

విజ్ఞానం కొరవడిన ఏజెన్సీ ఏరియాలో, అమాయకంగా జీవించే గిరిజనుల, గిరిజనే తరుల మధ్య ఇరవై మూడేళ్ళ పాటు స్థానికంగా ఉంటూ అ క్కడి జనాలందరికీ తలలో నా లుకగా మారారు. అందువల్ల తన పరిధిలోని డ్రాపవుట్స్ శాతాన్ని గణనీయంగా తగ్గించ గలిగారు. ఆ పాఠశాల గిరిజన విద్యార్థులు రాష్ట్రస్థాయి, జాతీ యస్థాయి వరకు వివిధ క్రీడల్లో పాల్గొనేందుకు డి ఎల్ రెడ్డి విశే ష కృషి చేశారు. తన సర్వీసు లో కొత్తగూడ విద్యార్థులు స్కూ ల్ గేమ్స్ లో 70 గోల్డ్ మెడల్స్, 62 సిల్వర్, 50 బ్రాంజ్ మెడల్స్ ను సాధించేందుకు విద్యార్థు లను తగువిధంగా ప్రోత్సహిం చారు. ఐటిడిఏ వారు జాతీ య స్థాయిలో నిర్వహించిన గిరిజన జంబోరిలో మరియు చైతన్య స్రవంతిలో ఆయన చేసిన సేవలు ముఖ్యమైనవిగా చెప్పుకోవచ్చు. ఇంకా సాంస్కృ తిక కార్యక్రమాలు, విజ్ఞాన యా త్రలు, రంగవల్లిక, చిత్రలేఖనం, వృత్తి విద్యలలో విద్యార్థులకు తగిన శిక్షణను ఇప్పించారు. ఆహ్లాదకర వాతావరణం కోసం పాఠశాల ఆవరణంలో 350 దా కా టేకు, జామ, నిమ్మ, సీతాఫ లం, ఇతర పూల మొక్కల పెం పకానికి ఆసక్తి కనబర చారు, గిరిజన మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్, వాటి నిర్వహ ణలో డి. ఎల్. రెడ్డి అత్యున్నత స్థాయి ప్రతిభను సొంతం చేసు కున్నారు. ప్రతి ఏటా ముండల కేంద్రంలో సంక్రాంతి సందర్భం గా జె. ఎల్. ఎన్. వై. సీ యూత్ క్లబ్ నిర్వహణలో జరిగే ఆటల పోటీలలో డి. ఎల్. రెడ్డి గారిదే కీలక భూమిక. ఆయన ప్రతిభ ను గుర్తించిన అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు ఉత్తమ ఉపాధ్యాయునిగా సన్మానించా రు. తన పూర్తి సర్వీస్ ను గిరి జన ప్రాంతాలలో విశిష్ట సేవలు అందించడానికి కేటాయించినం దులకు గాను గిరిజన సంక్షేమ శాఖ కమీషనరు, జిల్లా కలెక్టరు, ఐ టి డి ఏ పీవోల చేత డి.ఎల్. రెడ్డి పదమూడు సార్లు పుర స్కారం అందుకున్నారు. ఏజె న్సీ కొత్తగూడెం లోకి అడుగు పెట్టిన నుండి పదవీ విరమణ పొందిన 2007 వరకు అక్కడ ఏర్పాటైన ప్రతి ప్రభుత్వ కార్యా లయం వెనుక, ప్రతి అభివృద్ధి కార్యం వెనుక ఆయన కృషి ఉందంటే అతిశయోక్తి కాదు. ప్రతి ఫలంగా 2000 , సెప్టెంబ ర్ 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఢిల్లీలో డి. ఎల్. రెడ్డి రాష్ట్రపతి పురస్కా రం అందుకున్నారు. నిస్వార్థం గా సేవ చేసే ప్రతి వారికి గుర్తిం పు దానంతట అదే వస్తుందని చెబుతారాయన,

కొత్తగూడ మండల కేంద్రంలో అంగడి స్థలమును ఆనుకొని యున్న 20 ఎకరాల స్థలమును క్రీడా పాఠశాలకు కేటాయించ డంలో డి. ఎల్. రెడ్డి పరోక్ష పాత్ర గొప్పది. 2001 లో తా డ్వాయిలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యాక అక్కడి పాఠశాలను కూడా స్వయంకృషితో ఉన్న తంగా తీర్చిదిద్దారు. తన ప్రతి భను పరిశీలించిన ఐటిడిఏ అధికారులు ఆశ్రమ పాఠశాలల పర్యవేక్షణ కోసం అకడమిక్ మానిటరింగ్ అధికారి(ఏ ఎం ఓ )గా నియమించారు. 2004 నుంచి 2005 వరకు ఉప విద్యాశాఖాధికారిగా, మరొక ఏడాది అసిస్టెంట్ ప్రాజెక్ట అధి కారి (ఏపిఓ )గా విధులు నిర్వ ర్తించి ఉన్నతాధికారుల ప్రశంస లు పొందుతూ 2007, డిశంబర్ 31 న పదవీ విరమణ చేశారు,

డి.ఎల్.రెడ్డి తో 23 సంవత్స రాలు సహోద్యోగిగా పనిచేసిన గురువు, పర్యావరణవేత్త కె. దామోదర్ సార్ కొన్ని విషయా లను గుర్తు చేశారు. తన కుటుంబం కంటే కూడా గిరిజన పిల్లలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. “పేద పిల్లలకోసం పనిచేస్తే భగవంతుడు మన పిల్లలకు మంచి చేస్తాడు అనే ది ఆయన ప్రగాఢ నమ్మకం వారి నమ్మకం ఎలా ఉన్నా ఆ దంపతుల కష్టం ఫలితమే అనే క మంది గిరిజనులకు నేడు ప్ర యోజనం చేకూరింది అనేది నగ్న సత్యం. పిల్లల్లో సెల్ఫ్ రెస్పె క్ట్ నేర్పిస్తూ ఎల్లప్పుడూ ఆత్మ గౌరవంతో బ్రతకాలని బోధించి న ఆయన సందేశం గొప్పది. పే ద విద్యార్థులను అక్కున చేర్చు కొని వారిని ఉన్నతంగా చూడ డం, వారి తల్లిదండ్రులతో గౌర వంగా మాట్లాడడం, సామాజి కంగా, ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలు క్షేత్ర స్థాయిలో అందే లా చేయడం మన బాధ్యత అ ని ఎల్లప్పుడూ గుర్తు చేస్తుంటా రు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశు భ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వివిధ జాతీ య కార్యక్రమాలు నిర్వహించి వాటి ప్రాధాన్యత చెప్పేవారు. చెప్పించేవారు. ఇంకా సాంస్కృ తిక కార్యక్రమాలు, ఆట పాట లలో విద్యార్థులను ప్రోత్సహిం చేవారు. అంతటి సుగుణా లున్న ఆ మాష్టారి బాటలో మనమంతా నడుస్తే ఆయనకి ఇచ్చే ఋణం ఇంకేముంటుం ది!జనవరి 01 న డి. ఎల్. రెడ్డి 74 వ జన్మ దినోత్సవం.

గుమ్మడి లక్ష్మీనారాయణ,
ఆదివాసీ రచయితల వేదిక,
సెల్ : 9491318409

## సదాశివ ఫౌండేషన్ సేవలు వెలకట్టలేని ఉచిత వైద్య శిబిరంలో ఎస్సై శ్రీధర్



**ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 31(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలో ఆదివారం సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ఆస్పటల్ జమ్మికుంట నవజాత శిశువు ప్రత్యేకత ఇప్పుడు డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొత్కపల్లి ఎస్సై ఎన్ శ్రీధర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా అవయవ శరీర దానాలతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు ఇలాంటి సేవలు చేయడం చాలా విశేషకరమని అభినందించారు సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా ఇచ్చి రక్త పరీక్షలు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఉపసర్పంచ్ కుమార్ స్వామి ఆర్ఎంపి వైద్యుడు తిరుపతి కోఆప్షన్ సభ్యులు డాక్టర్ సతీష్ సదా ఆశయ ఫౌండేషన్ వ్యవస్థాపకు అధ్యక్షులు శ్రవణ్ కుమార్ లింగమూర్తి కనకయ్య డాక్టర్ వెంకటేశ్వర్లు వేణు సంతోష్ మల్లేష్ వెంకటేశ్వర్లు ప్రసాద్ సారంగం నిఖిల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## రాజన్న సేవలో తెలంగాణ హైకోర్టు జస్టిస్ సివీ బాస్కర్ రెడ్డి...!

**-రాజన్నను కుటుంబ సభ్యులతో దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జస్టిస్ సివీ.బాస్కర్ రెడ్డి.**







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 31 (అక్షరం న్యూస్):**

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం రోజున తెలంగాణ హైదరాబాద్ హైకోర్టు జస్టిస్ సివి.భాస్కర్ రెడ్డి. కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా స్వామి వారి ఇష్టమైన కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ సెషన్స్ ప్రేమలత..ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రవీణ్. పూల మొక్కతో స్వాగతం పలుకగా..అర్చక స్వాములు స్వస్తి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అర్చకులు ఆశీర్వదించగా ఏ ఈ ఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ లడ్డు ప్రసాదం అందజేశారు.వారి వెంట అడిషనల్ ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ నాగేంద్ర చారి,ఆర్డీవో,పలువురు తహాశీల్దారు,పట్టణ సీఐ కరుణాకర్,ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు,ఆలయ సూపర్డెంట్ అల్లీ శంకర్ ఉన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం

**ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 31(అక్షరం న్యూస్)**

గత మూడు రోజుల నుండి విజ్జన్న షటిల్ టోర్నమెంట్ ఓదెల కాల్వ శ్రీరాంపూర్ సుల్తానాబాద్ మండలాల క్రీడాకారులతో వినాయక యూత్ ఆధ్వర్యంలో విజ్జన సెటిల్ పార్లమెంట్ నిర్వహించారు మూడు రోజులుగా పోటీలో శనివారం రాత్రిసెమీఫైనల్ విజేతగా సుల్తానాబాద్ మండలానికి చెందిన ఇక్బాల్ మరియు సత్యం టోర్నీ విజేతగా నిలిచారు రెండో విజేతగా ఓదెలకు చెందిన రామినేని అనిల్ చక్రి విజయం సాధించారు సుల్తానాబాద్ కు చెందిన అజయ్ మొదటి విజేతగా రెండో బహుమతిగా వదలకు చెందిన అనిల్ కుమార్ నిలిచారు డబుల్ మొదటి బహుమతికి 5000 రూపాయలు రెండవ బహుమతికి 3000 రూపాయలు సింగిల్స్ లో మొదటి బహుమతి 3000 రెండో బహుమతి 2000 రూపాయలు నగదు విజేతలకు అందజేసిన మాజీ ఎంపిటిసి శంకర్ ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ క్రీడా అనేది మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని క్రీడలతోటే మంచి స్నేహం పూరిత సంబంధాలు ఏర్పడతాయని క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని గెలుపు ఆనందాన్ని ఇస్తే ఓటమి ఎలా గెలవాలో నేర్పిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుమార్ స్వామి రామంచ అనిల్ నాగపురి రవి గోపతి సదానందం తదితరులు పాల్గొన్నారు



## చదువు చెప్పిన గురువును సన్మానించిన ఓదెల నరేష్...!

### గొప్ప మనసును చాటుకున్నా వికలాంగుడు ఓదెల నరేష్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 31 (అక్షరం న్యూస్):**

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన ధర్మారం కు చెందిన సాయి మణికంఠ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి– కరస్పాండెంట్ కు సురేష్ కుమార్ పై గొప్ప మనసుతో వికలాంగుడు ఓదెల నరేష్ స్వామివారి ఆలయంలో దర్శనం చేయించి తన అభిమానాన్ని చాటుకున్నాడు దర్శనం అనంతరం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఓదెల నరేష్ మాట్లాడుతూ. నా గురువు గారైననాకు 2011 లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శిక్ష వర్గలో నాకు పరిచయం. సురేష్ కుమార్ సార్ రమాదేవి మేడం. ఇప్పటికీ నాకు ఏ ఆపద వచ్చిన నేను ఉన్నాను అని మనోధైర్యాన్ని ఇస్తారు ధర్మారం లో ఉన్న సాయి మణికంఠ పాఠశాల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే నెంబర్ వన్ టాప్ గా నిలిచిపోవాలని మనస్పూర్తిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని మాట్లాడుతూ. అలాగేసురేష్ కుమార్ సార్ మరియు రమాదేవి మేడం వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కలిగి ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను అని మాట్లాడిన వికలాంగుడు ఓదెల నరేష్ .

## కోదండ రామాలయ ఆలయానికి కి చేరిన అయోధ్య రాముని అక్షింతలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 31 అక్షరం న్యూస్:**



అయోధ్య శ్రీరాముని పవిత్ర అక్షతలు రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని శ్రీ కోదండ రామాలయానికి చేరుకున్నాయి. శనివారం సెంటినరీ కాలనీలోని మార్కెట్ చౌరస్తా నుండి భక్తుల శ్రీరామ నామ స్మరణ నడుమ భాజ భజంత్రీలతో గ్రామములోని పురవీధుల గుండా ఊరేగింపుగా శ్రీ కోదండ రామాలయానికి తీసుకొచ్చారు..అక్షింతలను రామలయంలో భద్రపరిచి అర్చకులు గోవర్ధన చారి, శ్యాంసుందర్ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.జనవరి1నాడు అక్షింతలను గ్రామంలో ప్రతి ఇంటికి అయోధ్య రాముని పవిత్ర అక్షింతలు అందజేయనున్నారు.ఇట్టి కార్యక్రమంలో రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## దాసరికి నిరసన సెగ

### అబిడిపల్లి గ్రామంలో ప్రజలకు కార్యకర్తలకు గలాట

**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 23(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని గుంపుల భీమరపల్లి కొమిర అబిడిపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన దాసరి మనోహర్ రెడ్డికి గ్రామాలలో నిరసన సెగ తగిలింది గుంపుల గ్రామంలో దళిత బంధు రాలేదు అని దళితులు నిలదీస్తారని భయంతో ఇంటి వద్దనే వారిని పోలీసులతో నివారించారు ఈ నేపథ్యంలో అబిడిపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా గ్రామానికి సంబంధించిన ఉపసర్పంచి కొంతమంది గ్రామస్తులు మా గ్రామం ఏకగ్రీవంగా సర్పంచ్ని ఎన్నుకోవడం జరిగిందని దానికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రోత్సాహం డబ్బులు 10 లక్షలు ఇప్పటివరకు అందలేదని ఆ డబ్బులు ఎందుకు రావడంలేదని నిలదీయడంతోటి కొంతమంది కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించడంతోటి దాసరి మనోహర్ రెడ్డి గొడవల పోకండి ఆగండి ఆగండి అని చెప్పిన కూడా వినకుండా ఒకరికి ఒకరు తోసేసుకున్నారు ఈ క్రమంలో పోలీసు వారు ఎక్కడ కార్యకర్తలను గ్రామస్లను చెదరగొట్టి గొడవను నివారించారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి బియ్యం,నిత్యవసరసరుకులు పంపిణీ



**సూర్యాపేట/నేరేడుచర్ల/ డిసెంబర్ 31 (అక్షరం న్యూస్):-**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధి రామాపురం శివారు గుడిసెలో జీవనం సాగిస్తున్న నిరుపేదలైన ఆవుల కృష్ణయ్య తిరుపతమ్మ వృద్ధ దంపతులు కుటుంబం గడవని స్థితిలో క్లబ్ ను సంప్రదించగా వెంటనే స్పందించిన క్లబ్ వారికి ఒక నెలకు సరిపడా బియ్యము సరుకులు పంపిణీ చేయడం జరిగింది జోన్ చైర్మన్ ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు పంపిణీ చేసి మాట్లాడుతూ దయనీయ స్థితిలో ఉన్న నిరుపేదకుటుంబాలకు లయన్స్ క్లబ్ ఎల్లవేళలా అండగా ఉంటుందని, పేదలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ఫలాలను పొందుటకు “ప్రజాపాలన” కార్యక్రమాన్ని వినియోగించుకొని తగిన ఆధార పత్రాలు జత చేసి దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికీ తగిన ఆధార పత్రాలు లేనివారు సంబంధిత అధికారుల ద్వారా పొందాలని సూచించారు కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి సభ్యులు ఎస్.కె యూసుఫ్ ఉప్పుల లక్ష్మారెడ్డి చిత్రం విశ్వనాధ్ ఇంకా పాష%శీ% లుకాస్, రాపోలు నవీన్ వేముల క్రాంతి సిద్ధార్థ పాల్గొన్నారు

## గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 31 అక్షరం న్యూస్:**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో తాటి చెట్టు నుండి పడి ముక్కెర లక్ష్మణ్ గౌడ్ (40) అనే గీత కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి. చెట్టు ఎక్కి తాటి కల్లు గిస్తుండగా ప్రమాదవ శాత్తు మోకు జారీ చెట్టు పైనుండి కింద పడ్డాడు. తీవ్ర గాయల పాలు కాగా, ఆ పక్కనే ఉన్న గీత కార్మికులు కేక్కర్ల సమ్మయ్య గౌడ్ ,ముక్కెర ఓదెలు గౌడ్, పొలం వద్ద పని చేసుకుంటన్న రైతులు జక్కుల రాజయ్య, మేకల రవి, పొ న కంటి రాజయ్య లు గమనించి హుటాహుటీన హాస్పిటల్ కి తరలించారు. గీత కార్మికుడు గోదావరిఖని సర్కారు దవాఖానాలో చికిత్స పొందుతున్నాడు. ప్రభుత్వ పరంగా ఆయన కుటుంబన్ని ఆదుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఎంపీటీసీ ధర్మల రాజసంపాత్, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి కోరారు.

# ఈ ఏడాది సుప్రీం కోర్టు ఇచ్చిన సంచలన తీర్పులు ఇవే

న్యూఢిల్లీ, డిసెంబర్ 31: స్వలింగ వివాహం.. ఆర్టికల్ 370 ఎత్తివేత.. జల్లికట్టు.. ఇలా పలు సామాజిక, రాజకీయ అంశాలకు సంబంధించి ఘనమైన తీర్పులను వెలువరించిన ఘనతను ఈ ఏడాది సుప్రీం కోర్టు దక్కించుకుంది. పలు సంచలన తీర్పులకు 2023 సాక్షిభూతంగా నిలిచింది. 2023లో సుప్రీం కోర్టు ఇచ్చిన కొన్ని ప్రధాన తీర్పులను ఒకసారి పరిశీలిద్దాం.

నోట్ల రద్దు సబబే


నల్లధనం వెలికితీతకు 2016లో ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సుప్రీం కోర్టు సమర్థించింది. ఈ నోట్ల రద్దుపై జారీ చేసిన నోటిఫికేషన్ చెల్లుతుందని పేర్కొంటూ 500, 1000 రూపాయల నోట్ల రద్దుపై దాఖలైన పలు పిటిషన్లపై ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు చెప్పింది.

జల్లికట్టుకు అనుమతి

ఎద్దులను లొంగదీసుకునే ప్రమాదకరమైన జల్లికట్టు క్రీడకు అనుమతి ఇస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సుప్రీం కోర్టు మే నెలలో ఐదుగురు సభ్యుల ధర్మాసనం సమర్థించింది.

రాహుల్‌కు ఊరట

ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో జైలు శిక్ష పడ్డ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి సుప్రీం కోర్టు ఊరట కలిగించింది. పరువు నష్టం కేసులో రాహుల్‌కు రెండేళ్ల శిక్షతో పాటు ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని సైతం కోల్పోయారు. తనకు పడ్డ శిక్షను రద్దు చేయాలంటూ రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్లను కింది కోర్టు,



గుజరాత్ హైకోర్టు తిరస్కరించినప్పటికీ ఈ కేసులో అతనికి పడ్డ శిక్షపై స్టే విధిస్తూ ఆగస్టు 4న సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

స్వలింగ వివాహం చెల్లదు

స్వలింగ వివాహం చెల్లదంటూ అక్టోబర్‌లో ఐదుగురు సభ్యుల ధర్మాసనం చారిత్రక తీర్పు చెప్పింది. సుప్రీం కోర్టు చట్టానికి అర్థం చెప్పి దానిని అమలు చేయగలదే తప్ప, కొత్తగా చట్టాలు చేయలేదని, ప్రత్యేక వివాహ చట్టంలో మార్పు కేవలం పార్లమెంట్ ద్వారానే జరగాలని స్పష్టం చేసింది. స్వలింగ వివాహం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని తీర్పు చెప్పింది. వివాహం చేసుకోవడం ప్రాథమిక హక్కు కాదని పేర్కొంది.

విద్వేష ప్రసంగాలపై కేసులకు ఆదేశాలు

విద్వేషపూరిత ప్రంసగాలపై సుప్రీంకోర్ట్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది తీవ్రమైన నేరమని, దీని వల్ల దేశ లౌకిక వాదం ప్రభావితమవుతుందని తెలిపింది. శాంతి భద్రతల సమస్యలు ఏర్పడవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. విద్వేష ప్రసంగాలపై ఫిర్యాదులు రాకున్నా కేసులు నమోదు చేయాలని ఆదేశాలిచ్చింది. ఈ ఏడాది సర్వోన్నత న్యాయస్థానం తీర్పులు గమనిస్తే అనేక ముఖ్యమైన అంశాలపై తీర్పులు వెలువరించడమే కాక, చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక వివాదాలకు పరిష్కారం చూపింది. భవిష్యత్తులో ఆయా అంశాలపై వివాదాలకు తావు లేకుండా కొన్ని ప్రమాణాలను నిర్దేశించింది.

370 ఆర్టికల్ రద్దు సరైనదే

370వ అధికరణ కింద జమ్ము-కశ్మీర్‌కు కల్పించిన ప్రత్యేక హోదాను 2019లో రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ఎత్తివేయడం సబబేనని డిసెంబర్ 11న సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హోదా అన్నది ఒక తాత్కాలిక ఏర్పాటు మాత్రమేనని, దానిని రద్దు చేసే హక్కు రాజ్యాంగం ప్రకారం సంక్రమించినదేనని ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## ఉపాధ్యాయులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



రంగారెడ్డి : తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయు సమస్యలను ఎప్పటికప్పుడూ తెలుసుకొని పరిష్కరిస్తుందని తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమాం అన్నారు. తెలంగాణ టీచర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ఉపాధ్యాయుల సహకారం ఉండాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, టీటీయూ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల బలవంత్‌రెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సర్వీసు రూల్స్, బదిలీలు, పదోన్నతులు, 317 జీవో బాధితులను వెనక్కి రప్పించడం, నెల నెల జీతాలు ఒకటో తేదీన అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బకాయి బిల్లులు చెల్లించాలని, పండిత్, పీఈటీ అప్‌గ్రేడేషన్, అన్ని ఆసుపత్రుల్లో క్యాష్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు టి.సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శి ఏ.రాఘునందన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ, ఉద్యోగ సంఘాలతో చర్చించాకే మెగా డీఎస్సీ ప్రకటించాలి : ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్ : టీచర్ పోస్టుల భర్తీ విషయంలో ప్రభుత్వం నిరుద్యోగ, ఉద్యోగ సంఘాలతో చర్చించి మెగా డీఎస్సీ ప్రకటించాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి మెగా డీఎస్సీ వేసి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించడాన్ని స్వాగతించారు. ఆదివారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీచర్ పోస్టుల సంఖ్య విషయంలో కేవలం ఉద్యోగులపై ఆధారపడకుండా ఉద్యోగ సంఘాలతో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పీఆర్సీ నివేదిక ప్రకారం పదవీ విరమణ వల్ల ఏర్పడిన ఖాళీలు 24 వేలు, ఎయిడెడ్ పాఠశాలల్లో 49 వేల ఖాళీలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పదివేల పోస్టులు, ఐదు వేల ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్ పోస్టులను ఒకే సారి భర్తీ చేయాలని కోరారు. ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ల ఏర్పాటు, అధ్యాపకుల నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అటెండర్‌లు, ఆయాలు, స్వీపర్ పోస్టులు భర్తీ చేసి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేత గుజ్జ సత్యం, గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, అంజి, అనంతయ్య, ప్రియా, దుర్గా, రాణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో మళ్లీ చిరుత కలకలం..!




శ్రీశైలంలో చిరుతపులి మరోసారి కలకలం సృష్టించింది. రాత్రిళ్లు ఔటర్ రింగ్ రోడ్డులో చిరుత సంచరిస్తున్నది. తాజాగా రత్నానందస్వామి ఆశ్రమం హోమగుండం దగ్గర కనిపించింది. స్థానికులు, అక్కడికి వచ్చిన పలువురు భక్తులు చిరుతపులి ఫొటోలను తమ మొబైల్ ఫోన్లలో బంధించారు. గత మూడు నెలల కిందట ఔటర్ రింగ్ రోడ్‌లోని రుద్రాపార్క్ సమీపంలో చిరుత కనిపించింది. తాజాగా రత్నానంద స్వామి ఆశ్రమానికి దగ్గర రావడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. చిరుత పులి సంచారం గురించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

## కల్యాణలక్ష్మి పథకంపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కీలకవ్యాఖ్యలు.. వాళ్లకే లక్ష, తులం బంగారం



జగిత్యాల, డిసెంబర్ 30: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నదని ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి చెప్పారు. కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్ష ఆర్థిక సాయంతోపాటు తులం బంగారం ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 7న అధికారంలోకి వచ్చిందని, ఆ తేదీ తర్వాత వివాహం చేసుకున్న వారు ఈ పథకానికి అర్హులని స్పష్టం చేశారు. విద్యార్థులకు సంబంధించి ప్రకటించిన విద్యా భరోసాను సైతం రానున్న విద్యాసంవత్సరం నుంచి అమలు చేస్తామని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి వివాహితకు రూ.2500 సాయం అందిస్తామని తెలిపారు.

## కరోనా బాధితుల్లో కొత్త సమస్యలు.. పరిశోధనలు సంచలన విషయాలు



**హైదరాబాద్ , డిసెంబర్ 30 :**

దీర్ఘకాల కొవిడ్ బాధితుల్లో నరాల సంబంధిత వ్యాధులు వస్తున్నాయని పరిశోధకులు తేల్చారు. ఒత్తిడి, ఆందోళనతోపాటు ఇతర మానసిక సమస్యలు ఎదురవుతున్నట్టు గుర్తించారు. 345 మందిపై పరీక్షలు చేయగా, దీర్ఘకాలిక కొవిడ్‌కు గురైన వారిలో మెదడు పనితీరు తేడాగా ఉన్నదని డెన్మార్క్‌కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ కొపెన్‌హెగెన్ పరిశోధకులు వెల్లడించారు. వారిని ఏడాదిపాటు పరీక్షించగా డిప్రెషన్ లక్షణాలు క్రమంగా పెరుగుతున్నాయని వివరించారు. ఈ ఏడాది సుప్రీం కోర్టు ఇచ్చిన సంచలన తీర్పులు ఇవే స్వలింగ వివాహం.. ఆర్టికల్ 370 ఎత్తివేత.. జల్లికట్టు.. ఇలా పలు సామాజిక, రాజకీయ అంశాలకు సంబంధించి ఘనమైన తీర్పులను వెలువరించిన ఘనతను ఈ ఏడాది సుప్రీం కోర్టు దక్కించుకుంది. పలు సంచలన తీర్పులకు 2023 సాక్షిభూతంగా నిలిచింది. 2023లో సుప్రీం కోర్టు ఇచ్చిన కొన్ని ప్రధాన తీర్పులను ఒకసారి పరిశీలిద్దాం.

## ఆరు గ్యారెంటీల విషయంలో చాలా సందేహాలు ఉన్నాయి.. ఎమ్మెల్సీ కవిత



బీఆర్ఎస్ కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ మనోస్థైర్యాన్ని కోల్పోవద్దని ఎమ్మెల్సీ కవిత సూచించారు. రాజకీయాల్లో ఎగుడుదిగుడులు ఉంటాయని.. ఇలాంటి పరిస్థితులు వస్తుంటాయని అన్నారు. కానీ సంయమనం పాటించి, ఓపికతో ఉండి.. మన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ.. ప్రజల మనసును గెలుచుకోవడం ద్వారా మళ్లీ మంచి స్థానంలో సుస్థిరంగా వెనక్కిరావడం జరుగుతుందని అన్నారు. ధైర్యం కోల్పోకుండా బలంగా ఉండాలని సూచించారు. హనుమకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ కవిత శనివారం మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం పింఛన్లు వస్తున్న 44 లక్షల మందికి రూ.4వేలకు పెంచి.. ఆ తర్వాత కొత్త దరఖాస్తులు తీసుకుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఆరు గ్యారెంటీల దరఖాస్తుల విషయంలో ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయని ఆమె అన్నారు. అన్ని వివరాలు అడుగుతున్నారు కానీ బ్యాంక్ అకౌంట్ వివరాలు అడగట్లేదని అయోమయంలో ఉన్నారని అన్నారు. బ్యాంక్ అకౌంట్ మళ్లీ అడుగుతారా? లేదా కాలయాపన చేసే ప్రయత్నం జరుగుతుందా అనే చర్చ ప్రజల్లో ఉందన్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ వినియోగించే వారికి ఫ్రీ కరెంట్ ఇస్తామని చెప్పారు కాబట్టి.. వచ్చే జనవరిలో కరెంటు బిల్లులు కట్టాలా? వద్దా? అనే చర్చ ప్రజల్లో జరుగుతుందని గుర్తు చేశారు. ఇదే కాకుండా జనాల్లో ఇంకా చాలా అనుమానా ఉన్నాయని అన్నారు. చాలా ఇండ్లలో మగవాళ్ల పేరు మీదనే గ్యాస్ సిలిండర్లు ఉన్నాయని.. అలాంటి వాళ్లకు 500 గ్యాస్ సిలిండర్ వర్తిస్తుందా? లేదా? అని చాలామంది ప్రశ్నిస్తున్నారని అన్నారు. నిరుద్యోగ భృతిపై ఫామ్‌లో అడగలేదని కూడా సందేహంలో ఉన్నారని అన్నారు.

## మహిళల ఉచిత ప్రయాణంతో పెరిగిన రద్దీ..

### కీలక నిర్ణయం తీసుకున్న టీఎస్ఆర్టీసీ



మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణంతో బస్సుల్లో రద్దీ పెరిగిన నేపథ్యంలో టీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జారీ చేసే ఫ్యామిలీ-24, టీ-6 టికెట్లను ఉపసంహరించుకుంది. ఈ మేరకు ఫ్యామిలీ-24, టీ-6 టికెట్లను రేపటి నుంచి పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. "ఫ్యామిలీ-24, టీ-6 టికెట్లను జారీ చేయాలంటే ప్రయాణికుల గుర్తింపు కార్డులను కండక్టర్లు చూడాలి. వారి వయసు నమోదు చేయాల్సి ఉంటుంది. మహాలక్ష్మి స్కీం వల్ల రద్దీ పెరగడంతో ఫ్యామిలీ-24, టీ-6 జారీకి కండక్టర్లకు చాలా సమయం పడుతోంది. ఫలితంగా సర్వీసుల ప్రయాణ సమయం కూడా పెరుగుతోంది. ప్రయాణికులకు అసౌకర్యం కలిగించవద్దనే ఉద్దేశ్యంతో ఫ్యామిలీ-24, టి-6 టికెట్లను ఉపసంహరించాలని సంస్థ నిర్ణయించింది. రేపటి నుంచి ఈ టికెట్లను జారీ చేయడం లేదు." అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు.

## శ్వేతపత్రాలు హామీల ఎగవేతల పత్రాలా..? : మాజీ మంత్రి హరీశ్‌రావు



శ్వేత పత్రాలు హామీల ఎగవేతల పత్రాలా? అనే అనుమానం కలుగుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ఎల్పీలో ఆదివారం చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందరోజుల్లో గ్యారంటీలను అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతోందని, మార్చి 17తో వంద రోజులు పూర్తవుతాయన్నారు. జిల్లాల్లో పర్యటించినపుడు రైతుబంధు ఇంకా తమకు రాలేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు తీసుకుంటున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముంచుకొస్తున్నాయని, ఫిబ్రవరి నెలాఖరులో షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందన్నారు. కోడ్ వస్తే గ్యారంటీల అమలులో మరింత జాప్యం జరిగే అవకాశం ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌లోపే ఆరు గ్యారంటీల్లోని పదమూడు హామీలు అమలు కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

విధానపరమైన నిర్ణయాలు తీసుకొని జీవోలు ఇవ్వాలి

కోడ్ పేరిట గ్యారంటీల దాటవేత జరుగుతుందా? అనే అనుమానాలున్నాయని హరీశ్‌రావు అన్నారు. గ్యారంటీలకు సంబంధించి ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుని జీవోలు విడుదల చేస్తే కోడ్ వచ్చినా ఇబ్బందులేమీ ఉండవన్నారు. శ్వేత పత్రాలు కూడా హామీల ఎగవేతల పత్రాలా? అనే అనుమానాలున్నాయని, ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించామన్నారు. ప్రభుత్వం గ్యారంటీలకు సంబంధించి ఏం చేసినా ఫిబ్రవరి 20వ తేదీలోగానే చేయాలన్నారు. ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ పెడితేనే హామీల అమలు సాధ్యపడుతుందన్నారు. పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టక పోతే అన్నిటికీ కోతలు తప్పవన్నారు.

యాసంగిలోనైనా ధాన్యానికి బోనస్ ఇవ్వాలి

మరో కీలక మైన హామీ రైతులు పండించిన ధాన్యానికి బోనస్ ప్రకటించడమని, ఈ ఖరీఫ్‌లో ఎలాగూ బోనస్ ఇవ్వలేదని.. యాసంగి పంట కూడా పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే వస్తుందన్నారు. పంటకు బోనస్‌పై ఇప్పుడు విధానపరమైన నిర్ణయం తీసుకోకపోతే యాసంగిలో రైతులు నష్టపోతారన్నారు. డిసెంబర్ 9 నాడే రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఆసరా పెన్షన్ల పెంపు, 200 యూనిట్ల లోపు విద్యుత్ బకాయిల మాఫీ అమలు చేస్తామని రేవంత్ ఎన్నికల సభల్లో హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. డిసెంబర్ 9 గడిచిపోయినా వాటి అమలు కాలేదని ప్రజలు ఆందోళనలో ఉన్నారన్నారు. రైతుబంధు డబ్బులపై మా ప్రభుత్వం అపుడు ప్రతిరోజూ ప్రెస్‌నోట్ ఇచ్చేదన్నారు. అసెంబ్లీలో శ్వేతపత్రాలు ఇచ్చిన వారికి రైతుబంధు డబ్బులపై ప్రతి రోజూ ప్రెస్‌నోట్ ఇవ్వడంలో ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం తీరు చూస్తుంటే దాటవేత ఎగవేత అన్నట్టుగా ఉందని ఆరోపించారు.

రూ.10లక్షల ఆరోగ్యశ్రీ ఎంత మందికి వర్తించిందో..?

ఆరోగ్యశ్రీ మొత్తాన్ని రూ.పది లక్షల పెంచామన్నారని.. ఎంత మందికి వర్తించిందో వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పది లక్షల ఆరోగ్య శ్రీ అమలైందని చెప్పారు. ఈ ప్రభుత్వం చేయబోయే అప్పును సైతం మొన్నటి శ్వేతపత్రంలో చూపించారన్నారు. ఆర్బీఐకి రూ.13వేల కోట్ల అప్పు తీసుకోవడానికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని వార్తల్లో చూశానన్నారు. డిసెంబర్‌లో రూ.1400కోట్ల అప్పు తెచ్చుకున్నారని తెలిసిందన్నారు. నిరుద్యోగ భృతిపై డిప్యూటీ సీఎం భట్టి, రాహుల్, ప్రియాంక ఇచ్చిన హామీలకు విరుద్ధంగా మాట్లాడారన్నారు. జాబ్ కేలండర్ ప్రకటించిన వాళ్లు ఇప్పటి నుంచే మార్గదర్శకాలు రూపొందించుకోవాలని కదా? అని ప్రశ్నించారు. గ్యారంటీలు ఇచ్చినప్పుడు బడ్జెట్ గుర్తించి కాంగ్రెస్ వాళ్లకు అవగాహన లేదా? అని ప్రశ్నించారు. గ్యారంటీలపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిందేనన్నారు.

వాహనాలను దాచిపెట్టారని సీఎం స్థాయి వ్యక్తి మాట్లాడడం సరికాదు

సీఎం స్థాయి వ్యక్తి వాహనాలు దాచిపెట్టడం అని మాట్లాడటం సరికాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం దాచడం ఏం ఉంటుందని ప్రశ్నించారు. బులెట్ ప్రూఫ్ కోసం వాహనాలు ఎవ్వరైనా విజయవాడకు పంపాల్సిందేనన్నారు. అవి సీఎం వాడుకోరా? ప్రభుత్వం వాడుకోదా? అని ప్రశ్నించారు. ప్రతి భవన్‌లో అన్ని రూంలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు అన్నారని.. ఇప్పుడు డిప్యూటీ సీఎం, మిగతా వారు ప్రగతి భవన్‌లో ఉంటున్నారని.. ఎన్ని గదులు ఉన్నాయో వారే చెప్పాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోగా కాంగ్రెస్ గ్యారెంటీలకు మార్గదర్శకాలు ఇచ్చి జీవోలు విడుదల చేయాలన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెడితేనే గ్యారెంటీలు సరిగా అమలవుతాయని.. లేకపోతే అన్నింటికీ కోతలు తప్పవన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘనలు..

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతోందన్నారు. నర్సాపూర్, జనగామ, హుజూరాబాద్, సంగారెడ్డి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గౌరవం ఇవ్వకుండా.. ఓడిపోయిన కాంగ్రెస్ నేతలకు అధికారులు ఆహ్వానాలు పంపారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలకు అవమానం జరుగుతోందని ఆరోపించారు. అసెంబ్లీలో సీఎం 119 ఎమ్మెల్యేలను సమాన దృష్టితో చూస్తామని చెప్పారని.. ఇప్పుడేం జరుగుతోందని ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్న సమయంలో ప్రోటోకాల్‌ను ఉల్లంఘించలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు తమ వ్యూహాలు తమకు ఉన్నాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## రేషన్‌కార్డుల ఈ-కేవైసీ లాస్ట్‌డేట్ ఎప్పుడంటే..?





హైదరాబాద్: రాష్ట్రంలో రేషన్‌కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం అప్‌డేట్ ఇచ్చింది. గత రెండు నెలలుగా నిర్వహిస్తున్న రేషన్‌కార్డు కేవైసీ ప్రక్రియను తర్వలో ముగించనుంది. లబ్ధిదారులు కేవైసీని సమర్పించేందుకు జనవరి 31 వరకు తుదిగడువు ఇచ్చింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ ఉత్తర్వులు జారీచేశారు. బోగస్ రేషన్ కార్డుల ఏరివేతతోపాటు, సరుకుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం 'నో యువర్ కస్టమర్' (%ఖ్జ%) పేరుతో రేషన్ కార్డుల వెరిఫికేషన్‌కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2014 నుంచి రాష్ట్రంలో రేషన్ కార్డుల ప్రక్షాళన చేపట్టలేదు. అప్పటి నుంచి ఇప్పటివరకు రేషన్ కార్డుల్లో పేరున్నవారందరికీ ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తున్నది. అయితే గత తొమ్మిదేండ్లలో ఎంతోమంది చనిపోగా, మరికొందరు పెండ్లిళ్లు చేసుకుని అత్తారింటికి వెళ్లించారు. మరికొందరు పెండ్లి తర్వాత కొత్తకాపురాలు పెట్టారు. ఈ నేపథ్యంలో రేషన్ బియ్యం పక్కదారిపట్టకుండా ప్రభుత్వం కేవైసీ నిర్వహిస్తున్నది. ప్రస్తుతం రేషన్ కార్డుల్లో పేరున్నవారంతా వేలిముద్రలు వేయాలని స్పష్టం చేసింది. దీంతో గత రెండు నెలలుగా రేషన్ దుకాణాల్లో డీలర్లు ఈ-కేవైసీని సేకరిస్తున్నారు. దీనికోసం ఆధార్ కార్డు, వేలిముద్రలు, కంటిపాప గుర్తింపును తీసుకుంటున్నారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 70.80 శాతం ఈ-కేవైసీ పూర్తయింది. ఇందులో 87.81 శాతంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అగ్రస్థానంలో ఉండగా, 54.17 శాతం వనపర్తి జిల్లా చివరి స్థానంలో ఉంది. ఈనేపథ్యంలో కేవైసీకి తుదిగడువు విధిస్తూ ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీచేసింది.

# ఇక వచ్చేది ఎన్నికల నామ సంవత్సరం !



**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**

ఈ ఏడాది కూడా ముగించేస్తున్నాం. ఇక వచ్చేది ఎన్నికల నామ సంవత్సరం. ఈ యేడు పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్నాయి. అయోధ్యలో రామాలయం పూర్తి చేసుకుని సంబాలు చేసుకోబోతున్నాం. ఇకపోతే.. దేశంలో పెద్దగా మాయలు, మంత్రాలు జరగేలదు. యధారాజా తథా ప్రజా అన్నచందంగా సాగింది. దేశం పెద్దగా ఏ రంగంలోనూ అభివృద్ధిని చూడలేదు. అయితే ధరలదాడి ఈ యేడాది కూడా సామాన్యులను ఉక్కిరిబిక్కిరి చేసింది. బియ్యం , కూరగాయలు, ఉల్లిపాయల ధరలు అమాంతంగా పెరిగాయి. ధలను కంట్రోల్ చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయి. ఓ వైపు కుప్పలు తెప్పలుగా ధాన్యం పండుతున్నా...ధరలుమాత్రం అందుబాటులో లేకపోవడం పాలకుల వైఫల్యాలకు పరాకాష్టగా మిగిలింది. పెట్రోల్ గ్యాస్, వంటనూనెల ధరలు దిగిరాలేదు. వ్యవసాయ చట్టాలు రద్దయినా రైతుల ఆదాయం రెట్టింపు కాలేదు. దేశంలో వనరులున్నా వాటిని ఉపయోగించు కోవడంలో విఫలం అవుతూనే ఉన్నాం. దిగుమతుల కారణంగా దేశంలో ధరలు తాండవిస్తున్నాయి. రూపాయి మారకం విలువ భారీగా పెరిగింది. దీంతో అమెరికాకు వెళ్లి చదవాలనుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారింది. ఇకపోతే నిరుద్యోగం బాగా పెరిగింది. బిజెపి రాజకీయంగా బలపడింది. కాంగ్ఎస్‌లో మాత్రం కొత్త ఆశలు పుట్టుకు వస్తున్నాయి. కా÷-పోట్లకు బాగా కలసివస్తోంది. ఒక్కో సంస్థ వారి ఖాతాల్లో చేరుతోంది. ఆదానీ, అంబానీల సంపద అనూహ్యంగా పెరిగింది. ప్రజల సగటు ఆదాయం పడిపోయింది. ధరలను అదుపుచేసే విషయంలో ప్రభుత్వం అచేతనంగా ఉండిపోయింది. విద్యా, వైద్య రంగం ఖరీదైన సరకుగా మారింది. అలాగే మాటలగారడీతో మభ్య పెడుతున్న ప్రధాని మోడీపైనా ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. పదేళ్లలో మోదీ సర్కార్ సాధించిన అభివృద్ధిపై ఇప్పటికే చాలా చర్చ జరిగింది. స్మార్ట్ సిటీలనుంచి మేక్ ఇన్ ఇండియాల వరకూ, అవినీతి నుంచి నల్లధనం నిర్మూలన వరకూ, అచ్చేదిన్ నుంచి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ వంటి నినాదాల వరకూ మోదీ అద్భుత ఫలితాలు సాధించి ఉంటే గనుక దేశ పరిస్థితులు మరోలా ఉండేవి. ఇవన్నీ పోయి ఇప్పుడు ఆత్మనిర్భరభారత్ నినాదం వచ్చింది. నినాదాలే తప్ప జనానికి ఒరిగేదేమీ కనిపించడం లేదు. మోడీ నినాదాలపైనా ప్రజల్లో విశ్వసనీయత సన్నగిల్లుతోంది. విపక్షపార్టీలన్నీ జతకట్టి ముందుకు సాగినా ఏమీ చేయలేని పరిస్థితికి మోడీ ఎదిగిపోయారు. ఇప్పటికిప్పుడు మోదీ స్థానంలో బిజెపి నుంచి వివిధ పక్షాలు ఆమోదించగలిగిన మరో ప్రత్యామ్నాయ నేత రంగంలోకి వస్తారనే ఆశలులేవు. మోదీ వైఖరి, స్వభావం, కక్షసాధింపు ధోరణి వల్ల ప్రతిపక్షాలే కాదు, స్వపక్షాలు కూడా ఆయనను వ్యక్తిగతంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకించే పరిస్థితి ఏర్పడింది. మోడీ తీసుకున్న నోట్లరద్దు, జిఎస్టీ నిర్ణయాల వల్ల కలిగిన దుష్పరిణామాలను ప్రజలు ఇంకా అనుభవిస్తుంటే, దాంతో దేశానికి మేలు జరిగిందననే బూటకపు ప్రచారం చేసుకుంటున్నారు. ఇది కూడా ప్రజల్లోనే కాకుండా స్వపక్షంలోనూ వ్యతిరేకత వస్తోంది. అలాగే విపక్షాల్లో అనైక్యత కూడా మోడీకి కలసి వస్తోంది. అలాగే అవి పాలిస్తున్న రాష్ట్రాల్లో కూడా పెద్దగా ప్రజాసంక్షేమం, అభివృద్ధి కానరా వడం లేదు. తెలుగు డబ్బుల పందేరంలో ఆయా రాష్ట్రాల సిఎంలు ఆరితేరారు. ఓట్లను కొల్లగొట్టే మాయజిత్తులపైనే రాజకీయాలు నడుస్తున్నాయి తప్ప అభివృద్ధికి కానరావడం లేదు. కనీసం రోడ్లను కూడా వేయలేని దౌర్భాగ్యంలో ఎపి ప్రభుత్వ పాలకులు ఉన్నారు. దేశంలో సమస్యలను పరిష్కరించడంలో రాజకీయ నాయకులు విఫలం కావడం వల్లనే దేశం ఎప్పుడూ అస్థిరంగా మారుతోంది. అత్యధిక మెజారిటీతో బిజెపిని ప్రజలు రెండుసార్లు ఎన్నుకున్నప్పటికీ దేశంలో స్థిరత్వం సాధించడంలో, వివిధ రాష్ట్రాలను, ముఖ్యమంత్రులను, మెప్పించడంలో, అందరికీ ప్రయోజనకరమైన విధానాలను అమలు చేయడంలో మోడీ విఫలం అయ్యారు. ముఖ్యంగా దేశాన్ని ఒకే త్రాటిపైకి తేవడంలో సఫలం కాలేకపోతున్నారు. అందుకు కావల్సిన సామరస్య దృక్పథాన్ని అనుసరించే బదులు ఆధిపత్య ధోరణిని అనుసరిస్తున్నారు. అధికారమే ధ్యేయంగా వ్యవహరిస్తూ ప్రత్యర్థులను నాశనం చేయడం లక్ష్యంగా పనులు చేస్తున్నారు. ఉమ్మడి కార్యక్రమం ద్వారా, ఒకే ఎన్నికల గుర్తింపు ద్వారా, ప్రత్యామ్నాయాన్ని రూపొందించాలన్న సంకల్పం కూడా కానరావడం లేదు. అందుకే విపక్ష శిబిరంలో పెద్దగా కదలికచూపడం లేదు. ఉచిత పథకాలను, డబ్బులు పంపిణీని అభివృద్ధిగా చూపుతూ పేదలను పేదలుగా మారుస్తున్నారు. వారికి పనిచేసుకునే అవకాశం లేకుండా చేస్తున్నారు. ఉపాధి రంగాలను అభివృద్ధి చేయ లేకపోతున్నారు. నేతల్లో కొత్త ఆలోచనలు రావడం లేదు. మూసపద్ధతిలో సాగుతున్న పాలన కారణంగా ఈ నేతలతో నవీన భారత నిర్మాణం అసాధ్యమని చెప్పకతప్పదు. ప్రజలు ఆశిస్తున్న మార్పు కొత్త ఏడాదిలో అయినా కనిపిస్తాయన్న ఆశ లేదు. పాలనలో మార్పు రావాలి. ప్రజలకు డబ్బులు పందేరం చేసి ఓట్లు దండుకునే విధానాలు పోవాలి. ప్రజలు కూడా డబ్బులకు ఆశపడినన్ని రోజులు బతుకులు బాగపడవని గుర్తించాలి. ఓట్లవేటలో దేశాన్ని కుదేలు చేస్తున్నా రాజకీయ పార్టీలకు సమాధి కట్టాలి. ఈ సంవత్సం అంతా ఇక ఎన్నికల సమా సంవత్సరమే. మరోమారు బురిడీ కొట్టించే మాటలకు లొంగితే మరో ఐదేళ్లు బేలగా బతకాల్సిదే.

# కొత్త వేరియంట్‌తో అప్రమత్తత అవసరం

- **ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలి**
- **న్యూ ఇయర్, పండగల వేళ భౌతికదూరం పెరగాలి**



**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**

దేశంలో ఇప్పటికైతే ప్రమాదం లేదు. కొత్త వేరియంట్ జెఎన్-1 వన్ విస్తరిస్తున్న వేళ..పార్టీలు, పండగల్లో అప్రమత్తంగా ఉండడం అవసరం. ఏమికాదులేదని అనుకుంటే.. భరోసాగా ఉంటామంటే కుదరదు. గతానుభవాలతో ప్రజలు ఎవరికి వారు జాగ్రత్తలు పాటించాల్సిందే. వచ్చే కొన్ని రోజులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కరోనా కేసులు పెరిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం హెచ్చరించింది. కొవిడ్ కేసులు ఉధృతమవుతున్నా.. ఈ సంఖ్య తక్కువే అయినా గత ప్రమాద కాలాన్ని గుర్తించాలి. కొత్త వేరియంట్ భయాల నేపథ్యంలో ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్య పరంగా కాపాడేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలి. గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని మరింత పటిష్టంగా కార్యాచరణ చేయాలి. పేదలకు ఆహారధాన్యాలతో పాటు, వైద్యం కోసం పటిష్ట ఏర్పాట్లు చేయాలి. ప్రజలకు పనులు లేకుంటే..బయటకు వెళ్లకుంటే వచ్చే పరిస్థితి ఇదే. మరోమారు లాక్‌డౌన్ ఆందోళనలు అప్పుడే ప్రచారం అవుతున్నాయి. పలు నివేదికలు చాలా ప్రమాదకరమైన వేరియంట్ ఏమికాదనీ, వ్యాప్తి అధికంగా ఉన్నా.. రోగిపై ప్రభావం తక్కువగానే ఉంటుందని పేర్కొంటున్నాయి. కేరళలో ఈ వేరియంట్ వ్యాప్తి అత్యంత వేగంగా కొనసాగుతోది. దీంతో కొత్త కరోనా వైరస్ కేసులు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి.ఈ అప్రమత్తంగా ఉండాలనీ, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ క్రమంలో దేశంలో మరోమారు ఆస్పత్రులను బలోపేతం చేయాలి. కొత్త వేరియంట్‌కు అనుగుణంగా ఔషధాలను సిద్ధం చేయాలి. ఆక్సిజన్ సిలిండర్లను సిద్ధం చేయాలి. ప్రజలకు ధనరూపంలో కూడా అసవరమైన చర్యలకు ఉపక్రమించాలి. రాష్ట్రాలతో కలసి సమన్వయంతో ముందుకు సాగాలి. కేవలం హెచ్చరికలు చేసి ఊరుకుంటే సరిపోదు. పండగలు వస్తున్నందున ..న్యూ ఇయర్ వేడుకల సందర్భంలోనూ అప్రమత్తంగా ఉండేలా ఆంక్షలు విధించాలి. విచ్చలవిడిగా ప్రజలు గుమిగూడకుండా చేయాలి. ప్రజలను నిరంతరం చైతన్యం చేసేలా కార్యక్రమాలను రూపొందించాలి. అప్పుడే ఈ వైరస్ వ్యాప్తిని అడ్డుకోగలం. అలాగే ప్రజలు కూడా ఎవరికి వారు జాగ్రత్తలు పాటిస్తేనే వ్యాప్తి జరగదని గు÷-తించాలి. కరోనా వైరస్ కొత్త రూపాలను సంతరించుకుంటూ వేరియంట్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా అందుకు తగ్గట్లుగా మన శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పౌష్టికాహారంతో పాటు, జాగ్రత్తలు కూడా అవసరమేనని అన్నారు. దీని కారణంగా, కరోనా కారణంగా మరణాల సంఖ్య రోగుల ఆసుపత్రిలో చేరే సంఖ్యలను కూడా తగ్గిస్తుందని స్పష్టం చేశారు. వేగంగా పెరుగుతున్నప్పటికీ, వ్యాధి తీవ్రత కొత్త స్థాయిలకు చేరుకోలేదన్నారు. అదే సమయంలో, చాలా మంది తేలికపాటి చికిత్సతో కోలుకుంటున్నారని అన్నారు. వ్యాక్సిన్‌లు రక్షణగా ఉన్నాయని నిరూపిసు_న్నట్లు తెలిపారు. క్రిటికల్ కేర్ అవసరం పెరగడం లేదు. ఇది శుభసూచకమని తెలిపారు.

## స్వార్థచింతన అనారోగ్య హేతువు

**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**

స్వార్థం ఎంతటివారినైనా నీచస్థితికి చేరుస్తుంది. తమ ఆలోచనా శక్తిని దెబ్బీస్తుంది. ఉచ్చనీచాలు లేకుండా చేస్తుంది. ఇది మానవుడిలో పశుప్రవృత్తిని పెంచేలా చేస్తుంది. తనకు..తనవారికి మాత్రమే కావాలనే ధోరణి వాంఛనీయం కాదు. మానవజీవన పురోగతికి, ఉత్తమ సమాజ నిర్మాణానికి స్వార్థ గుణం పెద్ద అవరోధం. నిస్వార్థంగా చేసే పని కుటుంబానికి, సమాజానికి మేలు చేస్తుంది. స్వార్థ చింతన మనలను అథఃపాతాళానికి తొక్కి వేస్తుందని పురాణాల్లో ఎన్నో పాత్రల ద్వారా మనం తెలుసుకోవచ్చు. వికాసం జరగడానికైనా ముఖ్యమైన అడ్డంకి కాగలదు. ఎవరికైనా కొంత వరకూ స్వార్థం ఉండవచ్చు. ఆ స్వార్థం వారికి కొంతవరకు ఉపయోగపడచ్చు. కానీ.. ఆ గుణం ఎక్కడ శ్రుతి మించుతుందో అక్కడ మానవసంబంధాలు, మానవవిలువలు విధ్వంసానికి గురవుతాయి. భాగవతంలో కంసుని విషయంలో ఇదే జరిగింది. సోదరి దేవకీదేవిని, వసుదేవుని వారి వివాహానంతరం తానే సారథిగా మారి రథంలో తీసుకెళ్తుండగా.. అశరీరవాణి మాటలు విన్న కంసుడు తన సోదరిని, వసుదేవుని సంహరించే ప్రయత్నం చేశాడు. చివరకు వారి వినతి కారణంగా బంధించాడు. తాను పూర్వం కాలనేమినని, తనను విష్ణువు సంహరించాడని తెలుసుకున్న కంసుడు విష్ణుద్వేషంతోనే తన జీవితాన్ని గడిపాడు. కన్న తండ్రినే కారాగారంలో బంధించి శూరసేన రాజ్యపాలన మొదలుపెట్టాడు. తాను మాత్రమే రాజుకావాలన్న స్వార్థం బాంధవ్యాన్ని కూడా విస్మరించేలా చేసింది. మిక్కిలి స్వార్థబుద్ధితో తమ తల్లిదండ్రులను, సోదరులను, ఒక్కోసారి పుత్రులను, అవసరమైతే స్నేహితులను, సఖీజానాన్ని కూడా వధించడానికి వెనకాడరు. అదే విషయాన్ని పోతన మహాకవి భాగవతలో వివరించారు.

## నేడు ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 31/ అక్షరం న్యూస్ :/

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 03.00 గంటల వరకు తన స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణపురంలో సాయంత్రం 04.00 గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## నయా జోష్‌తో చేయూతనిస్తాం..


- **కొత్త ఏడాదిలో అర్హులందరికీ ఆరు గ్యారంటీలు....**
- **మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ డిసెంబర్ 31 /అక్షరం న్యూస్:/ తెలంగాణలోని ప్రతి మహిళా మహాలక్ష్మిగా ఉండాలని రైతన్నలందరికీ భరోసా ఇవ్వాలని గృహాలన్నీ జ్యోతితో వెలగాలని ప్రతీ కుటుంబానికి సొంతింటి కల నెరవేరాలని అంతర్జాతీయస్థాయిలో విద్యారంగం వికసించాలని ఆరోగ్యం ధీమా దక్కాలని వృద్ధులు వికలాంగులు వితంతువులందరికీ చేయూతనివ్వాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు నయా జోష్ తో అర్హులందరికీ దరిచేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ ప్రజలందరికీ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అర్హులెవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పథకాలన్నీ వారి చెంతకే చేరేలా పారదర్శక పాలనను అందిస్తామని హామీ ఇచ్చారు. నూతన ఏడాదిలో ప్రతీఒక్కరి మోహంలో చిరునవ్వు చూడాలన్నది కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు.

## నాగబాబు..వర్మల మధ్య పోస్టుల యుద్ధం

- **పరస్పర విమర్శలతో వేడెక్కుతున్న రాజకీయం**






**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**

మెగా బ్రదర్ నాగబాబు, రామ్ గోపాల్ వర్మల మధ్య మరోసారి మాటల యుద్ధం ముదురుతోంది. రీసెంట్‌గా వర్మ ఓ ఛానల్‌లో తనని టా÷-గ్గ÷ట్ చేస్తూ ప్రసారాలు చేశారని.. అందుకు సంబంధించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై నాగబాబు సోషల్ మీడియా వేదికగా వ్యంగ్యంగా స్పందించారు. నాగబాబు చేసిన పోస్ట్‌కు వర్మ కూడా అదే విధంగా ఎక్స్ వేదికగా రియాక్ట్ అయ్యారు. వర్మ రిప్లైకి మరోసారి నాగబాబు థ్రెడ్స్ వేదికగా స్పందిస్తూ 'కీర్తిని కోల్పోయిన కీర్తిశేషులు వర్మ గారికి నా ప్రగాఢ సానుభూతి' అంటూ షాకింగ్‌గా స్పందించారు. వర్మ గారు మీరు నా పోస్ట్‌కి స్పందించినందుకు చాల సంతోషంగా ఉంది కొంచెం షాక్‌కి కూడ గురయ్యాను. ఎందుకంటే మీరు చనిపోయి దాదాపు ఇరవై ఏళ్లు దాటింది ఇంకా బతికున్నాను అనుకుని తిరుగుతున్నారు. మీ ఆత్మ మాత్రమే తిరుగుతోంది అది గ్రహించాలి మీరు, ఏదోక రూపంలో నా పోస్ట్‌కి బదులు ఇచ్చినందుకు సంతోషం, ఎప్పటికి మీ ఆత్మకి శాంతి కలగాలని కోరుకుంటున్నాను. కీర్తిని కోల్పోయిన కీర్తిశేషులు వర్మ గారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను... అని మెగాబ్రదర్ నాగబాబు థ్రెడ్స్‌లో పోస్ట్ చేశారు. అంతకు ముందు.. ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసిన వర్మను ఉద్దేశించి.. ఆర్జీవీ గారిపై అటువంటి వ్యాఖ్యలు చేయడం తప్పు.. నేను కూడా వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆర్జీవీగారూ మీరేం భయపడకండి.. మీ జీవితానికి ఏ డోఖా లేదు. మీ ప్రాణానికి ఏ అపాయం వాటిల్లదని నేను హామీ ఇస్తున్నాను. ఎందుకంటే.. ఆంధ్రప్రదేశ్‌లో.. ఆ మాటకొస్తే ఇండియాలో ఏ పనికిమాలిన వెధవ మీకెటువంటి హాని తలపెట్టడు. ఎందుకంటే హీరో, విలన్ కొట్టుకుంటుంటే మధ్యలో కమెడియన్ గాడ్ని ఎవడు చంపడు కదా.. మీరేం వర్రీ అవకండి. నిశ్చింతగా, నిర్భయంగా ఓ ఓడ్కా పెగ్గేసి పడుకోండి. మీ శ్రేయోభిలాషి' అంటూ నాగబాబు పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు వర్మ స్పందిస్తూ.. 'సార్ నా కన్నా పెద్ద కమెడియన్ ఎవడంటే.. నా సినిమాలో మీరు.. మీ తమ్ముడి దగ్గర డబ్బులడుక్కుని టీ తాగి పడుకోండి అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్‌లను చూసిన వారంతా.. మళ్లీ నాగబాబు, వర్మల మధ్య యుద్ధం మొదలైందిరో.. అంటూ కామెంట్స్ చేస్తుండటం గమనార్హం.

## అభిమానులే నా హృదయ స్పందన

**నటి నయనతార మనోగతం**

**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**

దేశీయ సినిమాలో అత్యధిక పారితోషికం అందుకుంటున్న కథానాయికల్లో నయనతార ఒకరు. దక్షిణాది అభిమానులు ఆమెను లేడీ సూపర్‌స్టార్‌గా అభివర్ణిస్తారు. వాణిజ్య చిత్రాల కథానాయికగానే కెరీర్‌ను ఆరంభించిన ఈ అమ్మడు అనంతర కాలంలో పంథా మార్చుకుంది. మహిళా ప్రధాన చిత్రాల ద్వారా తిరుగులేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకుంది. ఈ భామ సినీరంగంలో ఇరవై ఏండ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా అభిమానులకు సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపింది.'అభిమానులే నా హృదయ స్పందన. నన్ను నడిపించిన శక్తి మీరే. కెరీర్‌లో అపజయాలు ఎదురైన ప్రతీసారి చేయూతనందించి నాలో నైతిక ?స్థైర్యాన్ని నింపారు. మీవల్లే ఈ ఇరవైఏండ్ల ప్రయాణం సాధ్యమైంది. మీ అందరి ఆనందాన్ని ఈ రోజు నేను సెలబ్రేట్ చేసుకుంటున్నా. మీ ప్రేమ, ఆదరణ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా' అని నయనతార ట్విట్టర్ పోస్ట్‌లో పేర్కొంది. దక్షిణాదిలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నయనతార..'జవాన్' చిత్రం ద్వారా బాలీవుడ్‌లో అరంగేట్రం చేసి అక్కడ కూడా భారీ విజయాన్ని దక్కించుకుంది. ప్రస్తుతం నయనతార తమిళంలో అన్నపూరాణి, టెస్ట్, మన్ననగట్టి సిన్స్ 1960 చిత్రాల్లో నటిస్తున్నది.




## బింబిసారతో పోల్చుకుంటే...డెవిల్ కలెక్షన్లు అంతంతమాత్రమే?

**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**

టాలీవుడ్ నటుడు నందమూరి కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం డెవిల్ .. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహించగా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ సినిమా రివ్యూ చూసుకుంటే.. డెవిల్ ఒక స్పై థ్రిల్లర్ అని చెబుతున్నారు అభిమానులు. ముఖ్యంగా డెవిల్ పాత్రని తనదైన శైలిలో కళ్యాణ్ రామ్ చేశాడని.. బ్రిటిష్ నాటి సీక్రెట్ ఏజెంట్‌గా మెప్పించాడని చెబుతున్నారు. అయితే పాజిటివ్ టాక్‌తో మొదలైన ఈ సినిమా తొలి రోజు మంచి కలెక్షన్స్ సాధించింది.

ఈ సినిమా ఫస్ట్ డే కలెక్షన్లు చూసుకుంటే.. తొలిరోజు వరల్డ్ వైడ్‌గా రూ.4.92 కోట్ల వసూళ్లను రాబట్టింది. కల్యాణ్‌రామ్ గత సినిమా బింబిసార తొలిరోజు రూ.9 కోట్ల వరకు వసూళ్లను సొంతం చేసుకోగా.. ఆ సినిమా దరిదాపుల్లోకి కూడా డెవిల్ నిలవకపోవడం విశేషం. ఇక సలార్ లాంటి మాస్ మసాలా మూవీకి జనాలు ఎక్కువగా వెళుతుండడంతో ఆ సినిమా కలెక్షన్లు డెవిల్ సినిమా డే 1 కలెక్షన్స్ పై ఇంపాక్ట్ చూపించాయి. రానున్న రెండు రోజులు వీకెండ్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉందని చిత్రబృందం అలోచిస్తుంది. సినిమా కథలోకి వెళితే.. 1945 లో బ్రిటిష్ సైన్యం నేతాజీని పట్టుకోవడాని పన్నాగాలు పన్నుతుంటుంది. నేతాజీ ఇండియా వస్తున్నారని సీక్రెట్ ఏజెంట్స్ ద్వారా బ్రిటిష్ జనరల్ కు సమాచారం అందుతుంది. అదలావుండగా.. రాసపాడు జమిందారు కూతురు విజయని ఎవరో హత్య చేస్తారు. ఈ కేసుని విచారించడానికి బ్రిటిష్ సీక్రెట్ ఏజంట్ డెవిల్ (కళ్యాణ్ రామ్)ని రంగంలో దిగుతాడు. తర్వాత ఏమైయింది ? అసలు నేతాజీని పట్టుకోవానికి, విజయ హత్యకు లింక్ ఏమిటనేది చిత్రకథ.

# దిగజారిన జగన్ ఐదేళ్ల పాలన

- ఎపిలో అరాచకం సాగుతోంది
- నిరుద్యోగం తాండవిస్తున్నా ఉద్యోగాల కల్పన శూన్యం
- కొత్త యేడాదిలో టిడిపి పోరాటం మరింత ఉధృతం
- వైసిపి పాలన తీరుపై మండిపడ్డ అచ్చెన్నాయుడు

**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**

అభివృద్ధిలో ప్రథమ స్ధానంలో ఉన్న ఆంధ్ర రాష్ట్రం అధమ స్థానానికి పడిపోయిందని టిడిపి ఆరోపించి ంది. అయిదేళ్ల చంద్రబాబు చేసిన అభివృద్దిని అధోగతి పాటుచేసారని టిడిపి అధ్యక్షుడు అచ్చన్నాయుడు అన్నారు. చంద్రబాబు పాలన అద్వితీయం కాగా జగన్ పరిపాలన అధ్వాన్నమని చెప్పి తీరాలన్నారు. కొత్త సంవత్సరంలో ఇక తమ పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని, జగన్ అవినీతి పాలనను ఎండగడతామని అన్నారు. 2019లో ఒక్క ఛాన్స్ అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ తన ఐదేళ్ల పాలనలో నవ్యాంధ్రను అధమ స్థానానికి చేర్చారన్నారు. రాజధాని అన్నది లేకుండా తలలేని మొండెంగా ఎపిని చేర్చారని అన్నారు. అయిదేళ్ల చంద్రబాబు పాలనలో సాధించిన అభివృద్ధికి జాతీయంగాను, అంతర్జాతీయంగా ఎన్నో ప్రశంసలు వచ్చాయని అన్నారు. గూండాలు, రౌడీ షీటర్లు, హంతకులు, వైన్ మాఫియా, మైన్ మాఫియా, శాండ్ మాఫియా అందరు కల కలిసి పొలిటికల్ మాఫియాగా ఆవిర్భవించి ప్రజా సంపదను కొల్లగొడుతున్నారని అన్నారు. అరాచకం ప్రబలిపోతుందని రాజకీయ కక్షసాధింపు చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. ఇంతటి దారుణ పాలన ఎక్కడా ఎప్పుడూ కానరాదన్నారు. రాష్ట్రం అన్నిరంగాల్లో అధఃపాతాళంలోకి నెట్టివేయబడిందన్నారు. బహుశా దేశంలో మరే రాష్ట్రమూ ఇటువంటి విషమ పరిస్థితిని ఎదుర్కొని ఉండదన్నారు. విడివడ్డ ఎపిని దుర్భర స్థితి నుంచి తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో ఒడ్డుకు చేర్చింది. ఆంధ్రప్రదేశ్‌ని తక్కువ సమయంలో మళ్ళీ ప్రపంచ బ్యాంక్ ర్యాంకింగ్‌లో రెండోస్థానానికి తీసుకు వచ్చిన ఘనత చంద్రబాబుదే అని వ్యాఖ్యానించారు. రాజధాని అమరావతికి పెట్టుబడులను తీసుకుని వచ్చిన కారణంగా అమరావతి ఓ రూపుకు వచ్చిందన్నారు. చంద్రబాబు పాలనలో సమాజంలోని అన్ని వర్గాలకు సమున్నత జీవన ప్రమాణాలు నెలకొల్పడానికి అవిశ్రాంత కృషి జరిగిందన్నారు. ఆర్థిక ఇబ్బందులలోనూ అయిదేళ్లలో దేశంలో మరే రాష్ట్రం సాధించ నంత వృద్ధి రేటును ఆంధ్రప్రదేశ్ సాధించడం గర్వకారణం అన్నారు. ఆదాయ వనరులు పెంచి రాష్ట్ర భవిష్యత్ తీర్చిదిద్దడం కోసం గత ప్రభుత్వం చెయ్యని కృషి లేదన్నారు. పేదల అభ్యున్నతికి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో బలీయమైన ఆర్థిక శక్తిగా మలచడానికి చంద్రబాబు గత అయిదేళ్లు అవిరళ కృషి చేశారని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి దేశంలోనే అనుకూలమైన రాష్ట్రంగా నవ్యాంధ్రను మొదటి స్థానంలో నిలిపారు. నూతన పారిశ్రామిక విధానం ప్రకటించడం ద్వారా చంద్రబాబు రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి బాటలు వేశారు. విభజన సమయంలో రాష్ట్రంలో పెద్ద పరిశ్రమలు లేవు. కానీ గత ప్రభుత్వ కృషితోనే అనేక భారీ పరిశ్రమలు రావడానికి బాటలు పడ్డాయి. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకున్నది. అన్నీ కోల్పోయిన రాష్ట్రంలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు ఆకర్షించి లక్షల మందికి ఉపాధి కల్పించి అద్భుతాలు సృష్టించడం నవ్యాంధ్రలోనే సాధ్యమైందని అచ్చెన్నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని 70 శాతం పూర్తి చేయగా, మిగిలిన పనులను 2 శాతం కూడా జగన్ ప్రభుత్వం పూర్తి చెయ్యలేదు. మరే ఇతర ప్రాజెక్టునూ పూర్తి చెయ్యలేదు. తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు 10 లక్షల ఇళ్ళు నిర్మించగా, జగన్ ప్రభుత్వం ఒక్క గృహాన్ని కూడా నిర్మించలేదు. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు వేసిన పునాదులు అన్నీ కూల్చారని అన్నారు. రాజకీయ కక్ష, అసూయతో ప్రగతి బాట పట్టిన రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన ఘనత జగన్‌దని అన్నారు. అభివృద్ధిని నిలిపివేసి ఆర్థిక వ్యవస్థను ఛిన్నా భిన్నం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి దివాళా అంచుకు చేర్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో చదువుకున్న యువతకి ఉద్యోగాలు లేక నిరుద్యోగం పెరిగింది. ఇంత అధ్వాన్న పాలనను అభివృద్ధి అని అభివర్ణించుకోవడం వైసిపికే చెల్లిందన్నారు.

# మేం చేసిన మంచి పనులను ఆదరించాలి

**బురద జల్లడం ఆపి..హామీలు కొనసాగించాలి**

**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**



తెలంగాణ వ్యవసాయ విధానం, వ్యవసాయ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, కాళేశ్వరంతో ప్రయోజనాలను తక్కువ చేసిచూపడం సరికాదని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఆస్తులను పెంచి ఇచ్చిన గనత కెసిఆర్‌దని అన్నారు.వ్యవసాయాభివృద్ధిపై కెసిఆర్‌కు ఉన్న విజన్ మరెవరకీ లేదన్నారు. అందుకు తెలంగాణ వ్యవసాయాభివృద్ధి నిదర్శనంగా నిలిచిందని అన్నారు. దేశంలో నీటినరులు, అద్భుతమైన సారవంతమైన నేలలు ఉన్నాయని, వాటిలో బంగారు పంటలు పండించ వచ్చున్నారు. కానీ కెసిఆర్ లాంటి దమ్మున్న లీడర్ మాత్రమే అది చేయగలడని తెలంగాణలో నిరూపించారని అన్నారు. తెలంగాణలో నీటివనరులను సక్రమంగా వినయోగించడంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేసిందన్నారు. మిషన్ కాకతీయతో గొలుసుకట్టు చెరువుల అభివృద్ధి జరిగిందన్నారు. చెక్‌డ్యామ్‌లతో నీటికి అడ్డుకట్ట వేసారని అన్నారు. ఇంకా జరగాల్సిన అనేక ప్రాజెక్టులు పూర్తిదశలో ఉన్నాయన్నారు. అయితే కొత్త ప్రబుత్వం కేవలం అభివృవ్ధిని మాత్రమే గుర్తించాలని అన్నారు. కక్షసాధింపు ధోరణి సరికాదాని అన్నాఉ. కాళేశ్వరం కావచ్చు..మిషన్ భగీరథ కావచ్చు..చేసిన అభివృద్ధిని తక్కువచేసే ప్రయత్నాలు సరికాదన్నారు. ఇవన్నీకూడా తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చేవే అని అన్నారు. నీటివనరులను సక్రమ వినియోగం విషయంలో బిఆర్‌ఎస్ పార్టీ ముందుకు వెళ్లిందని అన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకం రైతులకు వరం లాంటిదని అన్నారు. అలాగే రైతులు ఏ కారణం చేత మరణించినా అండగా నిలిచేలా రైతుబీమా కొనసాగిన్నారు. దేశవ్యాప్తంగా దీనిని అమలు చేస్తే రైతులకు భరోసా దక్కుతుందన్నారు. ఇంత గొప్ప పథకం ద్వారా లబ్దిపొందుతున్న తెలంగాణ రైతులు కెసిఆర్‌కు రుణపడి ఉండాలన్నారు. నీటితీరువాను రద్దు చేయడం కూడా తెలంగాణలో మాత్రమే జరిగిందన్నారు. సమగ్ర నీటి విధానం అమలయితే దేశంలోని రైతులు ప్రపంచానికి అన్నం పెడతారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతుల కష్టాలను తీర్చే దిశగా పని చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ విధానాల మేరకు నడుచుకునే మక్కు ఉందని అయితే

బురదజల్లే ప్రయత్నాలు సరికాదన్నారు. తమకన్నా గొప్పగా చేసి ప్రజలతో భేష్ అనిపించుకోవాలని వేముల సూచించారు. రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలనే ఆలోచన ఎవరికీ రాలేదు. కేసీఆర్‌కు అంతటి గొప్ప ఆలోచన వచ్చిందన్నారు. దీనిని కాపీకొట్టిన మోడీ కూడా పిఎం కిసాన్ అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతుబీమా, పుష్కలమైన సాగునీరు, మద్దతు ధరకు పంటల కొనుగోలు, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ ఇలా అన్నీ కేవలం తెలంగాణలో మాత్రమే అమలయిన కార్యక్రమాలన్నారు. కెసిఆర్ దూరదృష్టితో నీటివనరులను అభివృద్ధి చేయడంతో భూగర్భ జలాలలు కూడా బాగా పెరిగాయన్నారు. తెలంగాణ మాడల్‌ను దేశానికి పరిచయం చేసిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. కాంగ్రెస్ తాము ఇచ్చిన హామీలకు కట్టుబడి ముందుకు సాగాలని, ముందు వాటి సంగతి చూడాలని అన్నారు. మరింతగా అభివృద్ధి, సంక్షేమం చేసి చూపాలన్నారు. తాము చేసిన మంచి పనులను కొనసాగిస్తే మంచిదన్నారు.


# రెండేళ్ల కష్టమే ..మా డెవిల్

**హీరో నందమూరి కళ్యాణ్ రామ్**

**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**

నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'డెవిల్'. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ట్యాగ్‌లైన్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శకనిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ స్థాయిలో విడుదలైన ఈ సినిమా మంచి స్పందననే రాబట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ హైదరాబాద్‌లో చిత్ర సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ 'మా 'డెవిల్' సినిమాను పెద్ద సక్సెస్ చేసిన నందమూరి అభిమానులు, తెలుగు ప్రేక్షకులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. అందరికీ రుణపడి ఉంటాను. సినిమా సక్సెస్ అయితే ఇండస్ట్రీ అంతా బావుంటుంది. కాబట్టి సినిమా సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్. రెండేళ్ల కష్టమే మా 'డెవిల్' చిత్రం. 1940 బ్యాక్‌డ్రాప్ చేయటం అంత సులభం కాదు. శ్రీకాంత్ ఏడాది పాటు కథతో ట్రావెల్ అయ్యారు. ఈ సినిమా స్టార్ట్ చేసిన కొన్ని రోజులకు సౌందర్ రాజన్‌గారికి గుండె ఆపరేషన్ జరిగింది. డాక్టర్స్ మూడు నాలుగు నెలలు రెస్ట్ అవసరం అని చెప్పినా ప్దదెనిమిది రోజుల్లోనే సెట్స్‌లోకి అడుగు పెట్టేశారు. ఇది సినిమాపై ఆయనకున్న ప్రేమను తెలియజేస్తుంది. మా ప్రొడ్యూసర్ మరియు డైరెక్టర్ అయిన అభిషేక్ నామా.. బ్జడెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా ఖర్చు పెట్టి మంచి ప్రొడక్షన్ వేల్యూస్‌తో అద్భుతంగా డైరెక్ట్ చేశారు. వాసుగారు, మొహిత్, నవీన్ అందరూ మిగతా ప్రొడక్షన్ వ్యవహారాలను చక్కగా డీల్ చేశారు. టీమ్ అంతా ఎంతో కష్టపడ్డాం. 'బింబిసార' రేంజ్ డైలాగ్స్ వస్తాయా అని అనుకున్నాను. కానీ 'డెవిల్' సినిమా డైలాగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ ఇచ్చారు. కథ, స్క్రీన్‌ప్లేను అందరూ అభినందిస్తున్నారు. మా ఆర్ట్ డైరెక్టర్




గాంధీగారు ఎక్సలెంట్ సెట్ వేశారు. నా సినిమాల్లో 'డెవిల్' బెస్ట్ సెట్స్‌తో చేశాం. వెంకట్ మాస్టర్ యాక్షన్ సీక్వెన్సులను అద్భుతంగా చేశారు. ఎడిటర్ తమ్మిరాజుగారితో 'పటాస్' నుంచి మంచి అనుబంధం ఉంది. ఇప్పటికీ అదే అనుబంధం కొనసాగుతోంది. మా కాస్ట్యూమ్ డిజైనర్ రాజేష్ చాలా రీసెర్చ్ చేసి సినిమాలో కొత్త ఫీల్‌ను తీసుకొచ్చారు. కాస్ట్యూమ్స్‌ను ఇటలీ నుంచి తీసుకొచ్చారు. ప్రతీ సీన్ కొత్తగా అనిపించింది. ఇక నటీనటుల విషయానికి వస్తే షఫీగారు చాలా ముఖ్యమైన పాత్రలో నటించారు. ఇంకా సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ సహా అందరికీ థాంక్స్. హర్షవర్ధన్ సంగీతం ఎలా ఇస్తారోనని అనుకున్నాను. ఎందుకంటే ఈ సినిమాకు బ్యాగ్రౌండ్ స్కోర్ మెయిన్ పిల్లర్ హర్ష ఎలా ఇస్తాడోనని అనుకున్నాను. అయితే దర్శక నిర్మాత అభిషేక్ గారు నమ్మకంతో ముందుకెళ్దామని నాకు చెప్పారు. యానిమల్‌తోనూ తను మరో సక్సెస్ కొట్టారు.. తనకు థాంక్స్. శ్రీకాంత్ విస్సా చాలా మంచి కథను అందించారు. త్వరలో 'డెవిల్ 2' కూడా ఉంటుంది. కారైకుడిలో 'డెవిల్' షూట్ చేస్తున్నప్పుడు శ్రీకాంత్ 'డెవిల్ 2' ఐడియా చెప్పారు. నాకు బాగా నచ్చిందని అన్నారు.



## నేడు మరోమారు తెరపైకి వెంకీ మూవీ

**హైదరాబాద్, డిసెంబర్31**అక్షరం న్యూస్ :

రవితేజ హీరోగా నటించిన 'వెంకీ' ప్రేక్షకుల్ని ఎంతగా అలరించిందో తెలిసిందే! 2004లో విడుదలై సూపర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం మరోసారి వెండితెరపై సందడి చేయనుంది. శ్రీనువైట్ల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పాటలు, డైలాగ్‌లు, బ్యాగ్రౌండ్ స్కోర్ ఇప్పటికీ ఎక్కడో ఓ చోట వింటూనే ఉంటాం. అంతగా పాపులర్ అయిన చిత్రమిది. ఇప్పుడీ కామెడీ థ్రిల్లర్ ఈ నెల 30న రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శ్రీను వైట్ల ఓ వీడియో పోస్ట్ చేశారు. 'వెంకీ నాకెంతో ఇష్టమైన సినిమా. నా కెరీర్‌కు ప్రత్యేకమైనది కూడా. 2004లో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించిన ఈ చిత్రం రీ రిలీజ్ కావడం సంతోషంగా ఉంది. ఆ సినిమా ఎప్పుడు గుర్తొచ్చినా నవ్వొస్తుంటుంది. దాని షూటింగ్ అంతా ఎంతో సరదాగా సాగింది. రవితేజ వల్లే సినిమా అంత బాగా వచ్చింది. ఆయన నాపై నమ్మకంతో సినిమా ఓకే చేశారు. యువత ఎదుర్కొనే సవాళ్లు.. వారి భావోద్వేగాలతో తెరకెక్కిన 'వెంకీ' ఎవర్‌గ్రీన్ సినిమా.. అందులో బ్రహ్మానందం, ఏవీఎస్ పోషించిన పాత్రలకు ఎంతో ఆదరణ లభించింది. 2004లో వచ్చిన ఈ చిత్రం రీ రిలీజ్ టికెట్స్ బుకింగ్స్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోంది. అందరికీ కృతజ్ఞతలు' అని వీడియోలో పేర్కొన్నారు. ప్రస్తుతం రవితేజ 'ఈగల్' చిత్రంలో నటిస్తున్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ కథానాయికలు.





## సెన్సార్ పూర్తి చేసుకున్న హనుమాన్

**హైదరాబాద్, డిసెంబర్31**అక్షరం న్యూస్ :

టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'హనుమాన్' . భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఈ సినిమా రానుంది. ఇందులో జాంబి రెడ్డి కథానాయకుడు తేజ సజ్జా హీరోగా నటిస్తున్నాడు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక సూపర్ హీరో సిరీస్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్‌తో పాటు ట్రైలర్‌లు హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాయి. ఇదిలావుంటే.. తాజాగా ఈ మూవీ నుంచి సెన్సార్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.హనుమాన్ చిత్రం తాజాగా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు యూ సర్టిఫికేట్ ఇచ్చింది. ఇక ఈ సినిమా నిడివి 2 గంటల 30 నిమిషాలు ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా చూడటానికి 1.5 లక్షలకు పైగా అభిమానులు ఆసక్తికరంగా ఉన్నట్లు బుక్ మై షోలో వెల్లడించారు.

## యానిమల్ నుంచి ఎమోషనల్ సాంగ్ విడుదల




**హైదరాబాద్, డిసెంబర్31** అక్షరం న్యూస్ :

బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, అర్జున్ రెడ్డి ఫేమ్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో వచ్చిన తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'యానిమల్'. డిసెంబర్ 01న ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ చిత్రం విడుదలైన రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. ఇక ఈ ఏడాది విడుదలైన ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్ చిత్రాలలో యానిమల్ కూడా చోటు సంపాదించుకుంది. అయితే ఈ మూవీలోని పాటలు ఎంత బిగ్ హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే ఈ మూవీ నుంచి ఒక్కొక్క సాంగ్ ఫుల్ వీడియోను విడుదల చేస్తున్న చిత్రబృందం తాజాగా మరో ఎమోషనల్ సాంగ్‌ను విడుదల చేసింది. భావేన్ జానే యా నా జానే అంటూ సాగే పాటను మేకర్స్ విడుదల చేశారు. అయితే ఈ పాట థియేటర్ వెర్షన్‌లో విడుదల చేయకపోగా.. తాజాగా చిత్రయూనిట్ సోషల్ మీడియాలో విడుదల చేసింది. అనీల్ కపూర్ మీద అటాక్ జరిగిన అనంతరం ఈ పాట రాగా ఫుల్ ఎమోషనల్‌గా సాగింది. భూపిందర్ బబ్బల్ ఈ పాటను రాయడంతో పాటు పాడగా.. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించాడు.

## హన్సిక..105 మినిట్స్

**హైదరాబాద్, డిసెంబర్31**అక్షరం న్యూస్ :

బబ్లీ బ్యూటీ హన్సిక ప్రధాన పాత్రలో స్కిన్ మాఫియా కథాంశంతో వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ 'మై నేమ్ ఈజ్ శృతి'. ఈ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి.. మంచి విజయాన్నే అందుకుంది. ఆ సినిమా సక్సెస్ తర్వాత మళ్లీ మరో వైవిధ్యభరిత సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు హన్సిక రెడీ అవుతోంది. ఆమె హీరోయిన్‌గా రాజు దుస్స దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా '105 మినిట్స్' . తాజాగా ఈ మూవీ మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. రుద్రాంశ్ సెల్యులాయిడ్స్, మాంక్ ఫిలిమ్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ చిత్రానికి బొమ్మ కె శివ నిర్మాత. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా సింగిల్ షాట్ సింగిల్ క్యారెక్టర్ మూవీగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మోషన్ పోస్టర్‌లో రక్తపు గాయాలతో కుర్చీలో కూర్చున్న హన్సిక ఒక ఇంటెన్స్ ÷డ్ లుక్‌తో కనిపిస్తోంది.

# సంక్రాంతికి రెడీ అవుతున్న గుంటూరు కారం



### కుర్చీ మడతపెట్టి..పాట సూపర్

**హైదరాబాద్, డిసెంబర్31**అక్షరం న్యూస్ :

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ గుంటూరు కారం. ఎస్ఎస్ఎంబీ 28గా వస్తోన్న ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథనాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రం రానున్న జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి 'కుర్చీ మడతపెట్టి' అనే పాట ప్రోమోను మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ ప్రోమో చూస్తే.. మహేశ్‌బాబు, శ్రీలీల ఊరమాస్ స్టెప్పులతో థియేటర్లలో మోత మోగించడం ఖాయమని తెలిసిపోతుంది. టైటిల్‌కు తగ్గట్టుగానే ఘాటెక్కిస్తూ.. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోనుందనడంలో ఎలాంటి సందేహం లేదని అభిమానులు అనుకుంటున్నారు. అయితే ఈ పాట ఇంత రేంజ్‌లో సక్సెస్ అవ్వడానికి కారణం కుర్చీ తాత. కుర్చీ తాత సరదాకి 'కుర్చీ మడతపెట్టి' అనే డైలాగ్ చెప్పిన విషయం తెలిసిందే. దీంతో ఈ డైలాగ్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యింది. ఇక ఈ డైలాగ్‌ను హుకప్ లైన్ గా తీసుకుని రామజోగయ్య శాస్త్రి గుంటూరు కారంలో ఏకంగా ఒక పాటనే రాశాడు. అయితే తన డైలాగ్‌ను గుంటూరు కారం సాంగ్‌లో పెట్టడంపై తాజాగా కుర్చీ తాత స్పందించాడు. గుంటూరు కారంలో నా డైలాగ్‌తో రాసిన పాటను మహేశ్‌బాబు పాడి డ్యాన్స్ చేయడం చాలా సంతోషంగా ఉంది. అంత గొప్ప నటుడు నా డైలాగ్ లు పాట రూపంలో చేసి డాన్స్ చేయడం సంతోషంగా అనిపించింది. నేను అభిమానులకు ఒక్కటే చెప్పాలనుకుంటున్న జనవరి 12 నాడు గుంటూరు కారం రిలీజ్ అవుతుంది. ఇంకా సినిమా విడుదలకు రెండు వారలు టైం ఉంది. ఒకవేళ నాకు అవకాశం ఇస్తే మహేష్ బాబుతో ఆ పాటలో ఒక్క చరణానికి అన్న డ్యాన్స్ చేస్తా అంటూ కుర్చీ తాత చెప్పుకోచ్చాడు.

# అమీర్ తనయ ఐరా లవ్‌మ్యారేజ్






### 3న ముంబైలో ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు

**హైదరాబాద్, డిసెంబర్31**అక్షరం న్యూస్ :

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమార్తె ఐరా ఖాన్ పెళ్లి వేడుకకు అంతా సిద్ధమవుతోంది. తన ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన నుపుర్ శిఖరేని ఐరా ఖాన్ ప్రేమించి పెళ్లాడబోతోంది. కుమార్తె ప్రేమను ఆమిర్ ఖాన్ అంగీకరించడమే కాకుండా.. వారి పెళ్లిని అంగరంగ వైభవంగా జరిపేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఐరా, నుపుర్‌ల నిశ్చితార్థం 2022 నవంబర్ 18న జరగగా.. పెళ్లి 2024 జనవరి 3వ తేదీన ముంబైలోని 'తాజ్ ల్యాండ్స్ ఎండ్ హోటల్'లో వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లన్నీ పూర్తయినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే వీరి పెళ్లికి సంబంధించి ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ ఓ రేంజ్‌లో జరుగుతున్నాయి. ఇరు కుటుంబాల సంప్రదాయాల ప్రకారం.. ప్రీ వెడ్డింగ్ పనులను జరుపుకుంటూ వస్తున్నారు. రీసెంట్‌గా ముంబైలో ఓ గ్రాండ్ పార్టీని జరిపినట్లుగా కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ పార్టీలో ఐరా, నుపుర్ ఒకరినొకరు చూసుకుంటున్న ఫొటోలు ప్రస్తుతం ట్రెండ్ అవుతున్నాయి. ఇక వీరి మ్యారేజ్ రిసెప్షన్‌కు సంబంధించి బాలీవుడ్‌లో ఓ వార్త హల్‌చల్ చేస్తోంది. న్యూ ఇయర్ కావడంతో.. ఆ సెలబ్రేషన్స్‌లో బిజీగా ఉన్న సెలబ్రిటీలు ఈ పెళ్లికి హాజరు కావడం కష్టం అని భావించిన ఆమిర్ అండ్ ఫ్యామిలీ.. రిసెప్షన్‌ను మాత్రం భారీ స్థాయిలో గ్రాండ్‌గా నిర్వహించాలని ఎ÷–లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. జైపూర్‌లో లావిస్ రిసెప్షన్‌ను ప్లాన్ చేశారని, ఈ రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులెందరో హాజరుకానున్నారనేలా టాక్ వినిపిస్తోంది. ఐరా, నుపుర్‌ల విషయానికి వస్తే.. ఆమిర్ ఖాన్ ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన నుపుర్ వద్ద.. ఐరా కూడా ఫిట్‌నెస్ పాఠాలు నేర్చుకునేది. ఆ సమయంలో వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడి.. ఆ తర్వాత ప్రేమగా మారింది. ఆ తర్వాత వారి ప్రేమను పెద్దవాళ్లకి తెలియజేయడం.. ఇరు ఫ్యామిలీ మెంబర్స్ వారి పెళ్లికి అంగీకరించడం వంటివి చకచకా జరిగిపోయాయి.

# ఏప్రిల్ 1న కల్కి ట్రైలర్ విడుదల



**హైదరాబాద్, డిసెంబర్31**అక్షరం న్యూస్ :

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం కల్కి 2898 ఏడీ మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని 2024లో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. రిలీజ్ డేట్‌పై రానున్నరోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది నాగ్ అశ్విన్ టీం. కాగా ఐఐటీ బాంబే 23 కాన్వొకేషన్ హాల్‌లో నాగ్ అశ్విన్ చిట్ చాట్‌లో పాల్గొన్నాడు. ఈ సెషన్‌లో పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చాడు. ఈవెంట్‌లో ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా కల్కి ట్రైలర్ వచ్చేది ఎప్పుడో క్లారిటీ ఇచ్చేశాడు. ఈ మూవీ ట్రైలర్‌ను 2024 ఏప్రిల్ 1న విడుదల చేయనున్నట్టు చెప్పాడు. అంటే ఇవాళ్టి నుంచి 93 రోజులన్నమాట. ఇంకేంటి మరి మరో మూడు నెలలు ఆగితే ట్రైలర్ రాబోతుందన్నమాట. కల్కి 2898 ఏడీలో బాలీవుడ్ స్టార్ యాక్టర్లు దీపికా పదుకొనే , దిశా పటానీ, అమితాబ్ బచ్చన్, లెజెండరీ యాక్టర్ కమల్ హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మేకర్స్ లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ రైడర్స్ (యూనిఫార్మ్‌డ్ విలన్ ఆర్మీ) కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియో క్యూరియాసిటీని అమాంతం పెంచేస్తుంది. ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ సుమారు 500 కోట్లకుపైగా బ్జడెట్‌తో తెరకెక్కిస్తున్నాడు. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్, గ్లింప్స్ వీడియో నెట్టింట వ్యూస్ పంట పండిస్తున్నాయి. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. నెట్‌ఫ్లిక్స్ సీఈవో టెడ్‌సారండోస్ హీరో ప్రభాస్ అండ్ టీంతో కలిసి దిగిన సెల్ఫీని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. . కల్కి 2898 ఏడీ హాలీవుడ్ సినిమాలకు ఏ మాత్రం తగ్గకుండా హై టెక్నికల్ వాల్యూస్‌తో విజువల్స్ చెబుతున్నాయి.

# నూతన ఏడాదికి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**
తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం 'రైతు మహిళ యువత నామ సంవత్సరం'గా సంకల్పం తీసుకున్నామని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని సీఎం రేవంత్ వెల్లడించారు.

కాగా, కొత్త ఏడాది సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..'మీ అందరి సహకారంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. నిర్భందాలు, ఇనుప కంచెలను తొలగించాం. పాలనలో ప్రజలను భాగస్వాములను చేశాం. ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పౌరులకు స్వేచ్ఛ ఉంటుందన్న హామీని నిలబెట్టుకున్నాం. ఆరింటిలో రెండు గ్యారెంటీలు అమలు చేశాం. కొత్త ఏడాదిలో మిగతా గ్యారెంటీల అమలుకు సిద్ధంగా ఉన్నాం. అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమం అందాలి.

అభివృద్ధిలో రాష్ట్రం అగ్రభాగాన ఉండాలి అన్నది మన ప్రభుత్వ ఆకాంక్ష. యువత భవిత మాకు ప్రాధాన్యం.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు అందించి.. వారి భవిష్యత్‌కు గ్యారెంటీ ఇచ్చే దిశగా ఆలోచన చేస్తున్నాం. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు సమూల ప్రక్షాళనకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రైతుల విషయంలో ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నాం. ఈ నూతన సంవత్సరం 'రైతు మహిళ యువత నామ సంవత్సరం'గా సంకల్పం తీసుకున్నాం. గత పాలనలో స్తంభించినపోయిన పాలన వ్యవస్థ సమూల ప్రక్షాళనకు సంకల్పించాం. ప్రజా పాలనకు అనుగుణంగా వ్యవస్థల పునర్ వ్యవస్థీకరణ జరుగుతోంది.



ప్రజల గోడు వినేందుకు ప్రజా భవన్‌లో ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. కార్యనిర్వాహక వ్యవస్థలో మానవీయత జోడించే ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వంలో చిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిపుష్టం చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. ఆర్థిక, విద్యుత్ రంగాలలో వాస్తవ పరిస్థితులను శ్వేతపత్రాల ద్వారా మీ ముందు ఉంచాం. త్వరలో సాగునీటి రంగంలో జరిగిన అవినీతిపై కూడా శ్వేతపత్రంతో వాస్తవాలు వెల్లడిస్తాం. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకుంటామని, దోపిడీకి గురైన తెలంగాణ ప్రజల సంపదను తిరిగి రాబడతామని మాట ఇచ్చాం. ఆ దిశగా చర్యలు మొదలు పెట్టాం. ఫించన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల కోసం లక్షల మంది అర్హులు పదేళ్లుగా ఎదురు చూశారు.

### అతి త్వరలో వారి ఆశలు ఫలిస్తాయి.

అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయి. అధికారం కోల్పోయిన దుగ్ధ, ఈర్ష్యతో కొందరు అధములు చేసే తప్పుడు ప్రచారాలు, అసత్య ప్రకటనలతో గందరగోళపడవద్దు. ఇది గత పాలన కాదు.. జన పాలన. ప్రతీ పౌరుడు ఈ ప్రభుత్వాన్ని చేరుకునేందుకు 24 గంటలు ద్వారాలు తెరిచే ఉంటాయి. అమరులు, ఉద్యమకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. తెలంగాణ ఉద్యమకారులపై నమోదైన కేసుల వివరాలు సేకరిస్తున్నాం. ఆ కేసుల నుండి విముక్తి కల్పించే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది.

ఆటో కార్మికులు, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చాం. జర్నలిస్టుల సంక్షేమం పట్ల మన ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. త్వరలో వాళ్ల సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. కవి దాశరథి కలం నుండి జాలువారిన విధంగా నా తెలంగాణ కోటి రతనాల వీణగా.. కోట్లాది ప్రజల సంక్షేమ వాణిగా.. అభివృద్ధిలో శిఖరాగ్రాన నిలవాలని ఆకాంక్షిస్తూ.. ఈ నూతన సంవత్సరంలో ప్రతీ పౌరుడి ఆకాంక్షలు నెరవేరాలని, తెలంగాణలోని ప్రతీ గడపన సౌభాగ్యం వెల్లివిరియాలి. ప్రతీ ఇంటా వెలుగులు నిండాలని మనసారా ఆకాంక్షిస్తూ.. అందరికీ మరొక్కసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు' తెలిపారు.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం.. ఇద్దరు విద్యార్థుల అరెస్ట్

**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**
న్యూ ఇయర్ వేడుకల వేళ హైదరాబాద్ లో డ్రగ్స్ కలకలం రేపాయి. జూబ్లీహిల్స్ లో (ఆదివారం) డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు విద్యార్థులను పోలీసులు పట్టుకున్నారు. ఢిల్లీ, పంజాబ్ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు తెలిపారు. 100 గ్రాముల ఎండీఎంఏ, 26 గ్రాముల కొకైన్, 29 గ్రాముల బ్రౌన్ షుగర్ ప్యాకెట్స్ సీజ్ చేశారు. పంజాబ్ లోని ఓ ప్రముఖ యూనివర్శిటీలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు నవీన్, సాయిలను అరెస్ట్ చేశారు. న్యూ ఇయర్ కోసం పెద్ద ఎత్తున డ్రగ్స్ విక్రయించేందుకు తెచ్చినట్లు తెలుస్తోంది. కాగా, హైదరాబాద్ లో బ్రౌన్ షుగర్ బయటపడడం ఇదే తొలిసారి. విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి అప్పులు చేసి వాటిని తీర్చేందుకు ఇలా డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

### నారాయణగూడ లో..

ఎక్సైజ్ పోలీసులు 9కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీబీఎస్ చౌరస్తాలో పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. ఆ సమయంలో బైక్ పై ఇద్దరు వచ్చారు. వారి కదలికలపై అనుమానం రావడంతో పోలీసులు వారిని ఆపి చెక్ చేయగా వారి వద్ద 9 కిలోల ఎండు గంజాయి దొరికింది. వారిద్దరూ ఒడిశా వాసులు. ఒడిశా నుండి గంజాయి తీసుకొచ్చి తెలంగాణలో ఎక్కువ ధరకు అమ్ముతున్నారని పోలీసులు తెలిపారు. వారి నుండి బైక్, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు నారాయణగూడ ఎక్సైజ్ పోలీసులు.




### మీర్ పేటలోనూ..

డ్రగ్స్ తరలిస్తోన్న ముఠాను ఎల్బీనగర్ ఎస్ వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. న్యూ ఇయర్ వేడుకల్లో మత్తు పదార్థాలు విక్రయించేందుకు ముగ్గురు సభ్యుల ముఠా ప్రయత్నాలు చేస్తుండగా, పక్కా సమాచారంతో వారిని పట్టుకున్నారు. రాజస్థాన్ నుంచి ఈ ముఠా డ్రగ్స్ తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితుల నుంచి 15 గ్రాముల హెరాయిన్, రూ.10 వేలు, ఓ బైక్, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

### రాజేంద్రనగర్ లోనూ పట్టివేత

అటు, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనూ ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ ఇంట్లో ఎస్ వోటీ పోలీసులు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. శివరాంపల్లిలోని ఓ అపార్ట్ మెంట్ లో ఉంటున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఇంట్లో రూ.2 లక్షల విలువైన 7.5 గ్రాముల డ్రగ్స్ ను పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రగ్స్ బెంగుళూరు నుంచి హైదరాబాద్ కు తీసుకొచ్చినట్లు గుర్తించారు.

### పటిష్ట నిఘా

న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా డ్రగ్స్ సరఫరాపై పోలీసులు పటిష్ట నిఘా ఉంచారు. ఔటర్ రింగ్ రోడ్డుపై వచ్చే వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టనున్నారు. డ్రగ్స్ సేవిస్తే గుర్తించేందుకు ప్రత్యేక పరికరాలు తెప్పించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నారన్న అనుమానం వస్తే అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే, ఆదివారం రాత్రి 8 గంటల నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించనున్నారు. తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 120 ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టనున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. అటు, పబ్బులు, హెూటళ్లు, ఈవెంట్స్ నిర్వాహకులకు కఠిన నిబంధనలు విధించారు. మైనర్లకు లిక్కర్ సప్లై చేయకూడదని, పబ్బుల్లో పరిమితికి మించి పాసులు జారీ చెయ్యొద్దని స్పష్టం చేశారు. పార్కింగ్, భద్రత అంశాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సీసీలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# 32 మెడికల్ కాలేజీలు పెట్టే బదులు.. 32 యూట్యూబ్ ఛానల్స్ పెట్టాల్సింది..

**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆసక్తికర ట్వీట్(ఎక్స్) చేశారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి తనకు చాలామంది రకరకాల ఫీడ్‌బ్యాక్‌లు, పరిశీలనలు పంపుతున్నారని తెలిపారు. అలా తనకు అందిన ఫీడ్‌బ్యాక్స్‌లో బెస్ట్ అనిపించిన ఒక దాన్ని నెటిజన్లతో ట్విట్టర్ వేదికగా ఆయన పంచుకున్నారు.



32 మెడికల్ కాలేజీలు పెట్టే బదులు.. 32 యూట్యూబ్ ఛానల్స్ పెట్టాల్సింది.. కేటీఆర్ ఇంట్రెస్టింగ్ ట్వీట్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆసక్తికర ట్వీట్(ఎక్స్) చేశారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి తనకు చాలామంది రకరకాల ఫీడ్‌బ్యాక్‌లు, పరిశీలనలు పంపుతున్నారని తెలిపారు. అలా తనకు అందిన ఫీడ్‌బ్యాక్స్‌లో బెస్ట్ అనిపించిన ఒక దాన్ని నెటిజన్లతో ట్విట్టర్ వేదికగా ఆయన పంచుకున్నారు. కేసీఆర్ 32 గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసే బదులు.. ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు 32 యూట్యూబ్ ఛానల్స్ పెట్టాల్సింది అని తనకు వచ్చిన ఒక అబ్జర్వేషన్‌ను నెటిజన్లతో కేటీఆర్ షేర్ చేసుకున్నారు. దీనితో తాను కూడా ఏకీభవిస్తున్నానని తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

# పార్టీ మూడ్‌లో యువత.. 2024కి గ్రాండ్ వెల్‌కమ్!



**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**
కొత్త సంవత్సరం వేళ హైదరాబాద్ సిటీ పటాకుల మోతతో దద్దరిల్లిపోతోంది. న్యూ ఇయర్? వేడుకలను యూత్? సంబురంగా జరుపుకుంటున్నారు. 2023కి గుడ్ బై చెప్పి.. 2024కి ఘన స్వాగతం పలికారు. భవిష్యత్తుపై కొత్త ఆశలు, సరికొత్త లక్ష్యాలు, ఆశయాలతో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ.. గెట్ రెడీ అంటున్నారు. ఏడాది మొత్తం గుర్తుండేలా కొత్త సంవత్సర వేడుకలకు చేసుకుంటున్నారు. ఆనందోత్సవాల మధ్య కేరింతలతో 2024కి గ్రాండ్ వెల్‌కమ్ చెబుతూ పార్టీ మూడ్? ఎంజాయ్? చేస్తున్నారు. పట్నం, పల్లె అని తేడా లేకుండా.. అంతా పార్టీ మూడ్‌లో ఉన్నారు. న భూతో న భవిష్యత్? అనేలా సెలబ్రేషన్స్‌తో హంగామా చేస్తున్నారు. ఈసారి న్యూ ఇయర్? ఆదివారం రావడంతో యువతలో మరింత జోష్ కనిపిస్తోంది. సెలబ్రేషన్స్ అంటే.. ఏడాదంతా గుర్తుండి పోవాలని.. 2024 మొత్తం స్వీట్ మెమోరిస్‌లా మిగిలి పోయేలా ప్లాన్ చేస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కో రకంగా సెలబ్రేషన్స్ చేసుకుంటున్నారు. స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యుల మధ్య ఎవరి స్థాయిలో వారు వేడుకలు నిర్వహించుకుంటున్నారు. దీని కోసం ముందే గెస్ట్ హౌస్?లు, రిసార్టులు బుక్ చేసుకుని పార్టీ ఎంజాయ్? చేస్తున్నారు. అమ్యూజ్‌మెంట్ పార్కులు, క్లబ్‌లు, స్టార్ హెూటల్స్, కన్వెన్షన్లలో సెలబ్రేషన్స్?కు ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. మరోవైపు గేటెడ్ కమ్యూనిటీల్లోనూ భారీ ఎత్తున వేడుకలు నిర్వహించుకుంటున్నారు. ప్రముఖులు, వ్యాపార వర్గాలు గోవాలో, విదేశాల్లో న్యూ ఇయర్ పార్టీలను ఎంజాయ్ చేస్తున్నారు..

# పీఎస్ఎల్వీ సీ58 కౌంట్‌డౌన్ షురూ!

### ఉ. 9.10గం.లకు నింగిలోకి రాకెట్

**హైదరాబాద్, డిసెంబర్31అక్షరం న్యూస్ :**
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకునేందుకు సర్వం సిద్ధం చేసింది. ఇస్రో విజయాశ్వంగా పిలుబడే పీఎస్ఎల్‌వీ సిరీస్‌లోని 60 రాకెట్ పీఎస్ఎల్‌వీ -సీ58 ద్వారా ఈ ప్రయోగాన్ని చేపట్టనుంది. కొత్త ఏడాదిలో తొలిరోజే సరికొత్త ప్రయోగానికి ఏర్పాట్లు పూర్తి చేసింది. న్యూఇయర్ రోజునే నింగిలోకి రాకెట్‌ను పంపేలా శాస్త్రవేత్తలు సర్వం సిద్ధం చేశారు. యుఆర్ శాటిలైట్ సెంటర్ సహకారంతో రామన్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధి చేసింది. బ్లాక్ హెూల్స్ (కృష్ణ బిలాలు), న్యూట్రాన్ స్టార్స్ వంటి వాటిపై అధ్యయనం చేసేందుకు ఈ ప్రయోగాన్ని ఇస్రో చేపడుతోంది. కృష్ణ బిలాలు, న్యూట్రాన్ స్టార్స్ వంటి వివిధ ఖగోళ వస్తువుల నుంచి వెలువడుతున్న అత్యంత తీక్షణమైన ఎక్స్ కిరణాల అధ్యయనానికి మొట్టమొదటిసారిగా పోలారిమెట్రి మిషన్ చేపడుతోంది. ఈ ఎక్స్‌పో శాట్ శాటిలైట్‌ను భూమికి 500 నుంచి 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలో ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది.

విశ్వంలో ఇంతవరకు తెలిసిన అత్యంత దేదీప్యమాన మైన ప్రకాశంతో కూడిన 50 కాంతి పుంజాల మూలాలను పరిశోధించడమే ఈ ప్రయోగం ప్రధాన లక్ష్యమని ఇస్రో వెల్లడించింది. ఈ 50 కాంతి పుంజాల్లో కృష్ణబిలం, ఎక్స్‌రే జంట నక్షత్రాలు, క్రియాశీలకమైన పాలపుంత కేంద్రకాలు, న్యూట్రాన్ నక్షత్రాలు, నాన్‌థర్మల్ సూపర్‌నోవాల అవశేషాలు ఉన్నాయి. ఈ ఎక్స్‌పోశాట్ శాటిలైట్ కనీసం ఐదేళ్ల పాటు- తన పరిశోధనను నిర్వహించనున్నట్లు ఇస్రో తెలిపింది. అలాగే కేరళ యూనివర్శిటీ విద్యార్థులు రూపొందించిన వీఐవై నానాశాట్‌లను ఇస్రో శాస్త్రవేత్తలు నింగిలోకి పంపనున్నారు. ఎక్స్‌పోశాట్‌ను కక్ష్యలోకి వదిలిన తర్వాత పీఎస్4 10 ఇతర పేలోడ్‌లను హెూస్ట్ చేయనుంది. పీఎస్ఎల్వీ- సి 58 వాహక నౌక ద్వారా మనదేశానికి చెందిన 480 కిలోల ఎక్స్‌పోశాట్ ఉపగ్రహాన్ని మోసుకెళ్లనుంది. అంత్యంత జాగ్రత్తగా పూర్తిస్థాయిలో ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసే దిశగా శాస్త్రవేత్తలు అడుగులు వేస్తున్నారు. ఇందుకు సంబంధించిన కౌంట్‌డౌన్ ప్రక్రియ ఆదివారం ఉదయం 8.10గంటలకు ప్రారంభమైంది. ఈ కౌంట్‌డౌన్ ప్రక్రియ 25గంటల పాటు కొనసాగనుంది. సోమవారం ఉదయం 9.10గంటలకు నింగిలోకి ఉపగ్రహాలను పీఎస్ఎల్‌వీ-సీ58 రాకెట్ తీసుకువెళ్లనుంది. ఇందుకు సంబంధించిన ఇంధనాన్ని నింపే ప్రక్రియలో శాస్త్రవేత్తలు నిమగ్నమై ఉన్నారు. కౌంట్‌డౌన్ పూర్తి అయిన తర్వాత నింగికెక్కుపెట్టిన బాణంలా పీఎస్ఎల్‌వీ -సీ58 దూసుకెళ్లనుంది. ఇప్పటికే రాకెట్‌ను మొదటి ప్రయోగ వేదికకు చేరవేసిన శాస్త్రవేత్తలు రాకెట్ రిహార్సల్‌ను విజయవంతంగా నిర్వహించి ఎంఆర్ఆర్ సమావేశం, ల్యాంచ్ ఆథరైజేషన్ బోర్డులో ప్రయోగానికి గ్రీన్ సిగ్నెల్ ఇచ్చి ఆదివారం ఉదయం 8.10గంటలకు కౌంట్‌డౌన్ ప్రక్రియను ప్రారంభించారు. 25 గంటల పాటు నిర్విరామంగా కౌంట్‌డౌన్ ప్రక్రియను కొనసాగించిన తర్వాత సోమవారం ఉదయం 9.10గంటలకు కౌంట్‌డౌన్ 0కు చేరుకున్న వెంటనే పీఎస్ఎల్‌వీ -సీ58 రాకెట్ నారింజ రంగు నిప్పులు చిమ్ముతూ నింగికెక్కుపెట్టిన రామబాణంలా దూసుకెళ్లనుంది.

### ప్రయోగాన్ని పర్యవేక్షిస్తున్న ఇస్రో చైర్మన్ సోమనాధ్..

శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రంలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి చేపట్టనున్న పీఎస్ఎల్‌వీ -సీ 58 రాకెట్ ప్రయోగాన్ని పురస్కరించుకుని ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాధ్ షార్‌కు చేరుకున్నారు. అనంతరం ఆయన శాస్త్రవేత్తలతో కలిసి కౌంట్‌డౌన్ ప్రక్రియను పరిశీలించి ప్రయోగ సన్నాహాల్లో నిమగ్నమయ్యారు.

### శ్రీ చెంగాళమ్మను దర్శించుకున్న ఇస్రో చైర్మన్ సోమనాధ్

సూళ్లూరుపేట పట్టణంలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరీదేవిని ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్ సోమనాధ్ ఆదివారం దర్శించుకున్నారు. శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి రాకెట్ ప్రయోగాలు చేసే సమయంలో శ్రీ చెంగాళమ్మను దర్శించుకుంటే ప్రయోగం విజయవంతం అవుతుందని నమ్మకంతో ఇస్రో చైర్మన్‌లు ప్రయోగానికి ముందుగా అమ్మణ్ణిని దర్శించుకోవడం ఆనవాయితీ. సోమవారం పీఎస్ఎల్‌వీ -సీ58 రాకెట్ ప్రయోగం నేపథ్యంలో ఇస్రో చైర్మన్ సోమనాధ్ ఆలయానికి చేరుకోవడంతో ఆయనకు ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మణ్ణికి విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ సోమనాధ్ మాట్లాడుతూపీఎస్ఎల్‌వీ- సీ58 రాకెట్ ప్రయోగం ద్వారా ఎక్స్‌ఫోశాట్ అనే ఉపగ్రహాన్ని పంపుతున్నట్లు- తెలియజేశారు. ఇది పూర్తిగా పరిశోధాత్మక ఉపగ్రహమన్నారు. పీఎస్ఎల్‌వీ రాకెట్ ప్రయోగాలలో ఇది 60 ప్రయోగమని తెలియజేశారు. 2024 కొత్త సంవత్సరంలో ఈ ప్రయోగం ద్వారా ప్రయోగాలకు శుభారంభం జరుగుతుంద న్నారు. ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాధ్ వెంట షార్ డైరెక్టర్ ఏ రాజరాజన్, గ్రూప్ డైరెక్టర్ గోపికృష్ణలు పాల్గొన్నారు.

### కట్టుదిట్టమైన భద్రత

పీఎస్ఎల్‌వీ -సీ58 రాకెట్ ప్రయోగాన్ని పురస్కరించుకుని షార్‌లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. సీఐఎస్ఎఫ్ బలగాలతో పాటు ప్రత్యేక పోలీసు బలగాలతో షార్‌లో పహారా కాస్తున్నారు. అడుగడుగునా పోలీసు బలగాలను మోహరించి షార్‌కు వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీలు చేస్తున్నారు. ఒకవైపు సీఐఎస్ఎఫ్ బలగాలు, మరోవైపు పోలీసు బలగాలతో షార్‌లో భద్రతా చర్యలు చేపట్టారు.

# రామాలయానికి చేరుకున్న శ్రీరాముడి అక్షింతలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 30 అక్షరం న్యూస్:** అయోధ్య శ్రీరాముని పవిత్ర అక్షతలు రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని శ్రీ కోదండ రామాలయానికి చేరుకున్నాయి. సెంటినరీ కాలనీలోని మార్కెట్ చౌరస్తా నుండి భక్తుల శ్రీరామ నామ స్మరణ నడుమ భాజ భజంత్రీలతో గ్రామములోని పురవీధుల గుండా ఊరేగింపుగా శ్రీ కోదండ రామాలయానికి తీసుకొచ్చారు.. అక్షింతలను రామలయంలో భద్రపరిచి అర్చకులు గోవర్ధన చారి, శ్యాంసుందర్ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనవరి 1నాడు అక్షింతలను గ్రామంలో ప్రతి ఇంటికి అయోధ్య రాముని పవిత్ర అక్షింతలు అందజేయనున్నారు. ఇట్టి కార్యక్రమంలో రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# 3న సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 31 అక్షరం న్యూస్:** ఈనెల 3న నిర్వహించనున్న దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం కుక్క వెంకటస్వామితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆల్ ఇండియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కాళేశ్వరం జోన్ పరిధిలో 300 మందిని బెస్ట్ ఎంప్లాయిస్ గా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 3న పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మంటపంలో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే సావిత్రి భాయి పూలే 194 వ జయంతి సందర్భంగా 300 మంది ఉద్యోగులను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పొంగల వెంకటేశం, రాజేశం, దుబాసి బొండయ్య, బొంకూరి ప్రవీణ్, శివధర్, శ్రీధర్, రాజేశం, నర్సయ్య, కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ గవర్నర్ జన్మదిన సందర్భంగా వివాహానికి ఆర్థిక సహాయం

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 31 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రేగులాపల్లి విజయ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ రంగనాయక పెద్దపల్లి ఆర్థిక సహకారంతో ముత్తారం గ్రామానికి చెందిన క్రీ. శే బాలసాని రాజేందర్ స్వరూప కూతురు సౌజన్య వివాహానికి పుస్తె మట్టెల కొరకు రూ 15,000 తో పాటు వివాహానికి చీర ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ జైపాల్ రెడ్డి ఆర్ సి అశోక్ కుమార్ జెడ్ సి శశంక క్లబ్ అధ్యక్షులు కరుణాకర్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి మరియు క్లబ్ సభ్యులు అశోక్ తిరుపతి రెడ్డి మధుకర్ రెడ్డి సంపత్ మోహన్ మురళీకృష్ణ లక్ష్మణ్ నాగరాజు శ్రీధర్ కోటేశ్వర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




# అధిక లోడుతో ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం




**ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 31 అక్షరం న్యూస్:** మండల పరిధిలోని ఇసుకర్యాం పుల నుండి ప్రభుత్వ డి. డి కంటే అధిక లోడుతో ఇసుకను తరలించే లారీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆర్ అశోక్ లారీ డ్రైవర్లను హెచ్చరించారు. శనివారం సాయంత్రం మొర్రవానిగూడెం గ్రామ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు. చర్ల నుండి వెంకటాపురం వైపు అతివేగంగా వస్తున్న ఇసుక లారీలను నిలిపి పత్రాలను పరిశీలించారు. నిర్దేశిత డిడి ప్రకారం ఉండవలసిన ఇసుక కంటే ఐదు నుండి ఆరు టన్నుల ఇసుకను ఏడు లారీలు అధికంగా కలిగి ఉన్నట్లు గుర్తించారు. ఇద్దరు పంచుల సమక్షంలో తనిఖీలను నిర్వహించి లారీలను అదుపులోనికి తీసుకున్నారు. చర్ల మండలం లోని సుబ్బంపేట,వెంకటాపురం మండలంలోని కొండాపురం,మొట్టువానిగూడెం ఇసుక ర్యాంపు లకు చెందిన లారీలుగా నిర్ధారించారు. అదుపు లోనికి తీసుకున్న లారీలను మండల కేంద్రంలోని రక్షకభట నిల యానికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఆర్. అశోక్ తెలిపారు.

## ఘనంగా నర్సక్కపల్లి ఎంపిటిసి బుర్ర దీప దేవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు




**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 31, అక్షరం న్యూస్:** నడికూడ మండలం నర్సక్కపల్లి ఎంపీటీసీ బుర్ర దీప దేవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలను నర్సక్క పల్లి గ్రామంలో డిసెంబర్ 31న ఘనంగా నిర్వహించారు. నర్సక్కపల్లి గ్రామంలో బుర్ర దీప దేవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిటిసి బుర్ర దీప గౌడ్ మాట్లాడుతూ ఈ జన్మదిన వేడుకలు చాలా సంతోషంగా ఉందని ఎందుకనగా రాష్ట్రంలో, మన పరకాల నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ పార్టీ గెలవడంతో అదే నాకు జన్మదిన వేడుకల బహుమతిగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సక్క పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కుమారస్వామి, రాజు, విజేందర్, సుమన్, శంకరయ్య, సాంబ రెడ్డి, రమణారెడ్డి, సురేందర్, శీను, ప్రశాంత్, మల్లేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## 2023 వీడ్కోలు 2024 స్వాగత సంబరాలు- డాక్టర్ అనితా రెడ్డి




**హన్మకొండ జిల్లా /ఆర్.ఇ. సి. రోడ్డు /అక్షరం న్యూస్ :** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన హన్మకొండ లోని స్వధార్ మహిళా ఆశ్రయం లో నిర్వహించిన 2023 వీడ్కోలు 2024 స్వాగతం కార్యక్రమం లో డాక్టర్ అనితా, మహిళలు ఆనందం గా కేక్ ను కట్ చేసి సంబరాలను నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ..రాబోయే కొత్త సంవత్సరం లో అందరూ అనుకున్నవన్నీ జరిగి ప్రతి రోజూ సంతోషంగా గడపాలని , జీవితం ఆనందాల హరివిల్లు కావాలంటే కోపం, అసూయ, ద్వేషాలు వదిలివేయాలని అన్నారు. ఏ క్షణాన ఏమి జరుగునో మనకు తేలియదు 365 రోజులు గడిచి పోవటానికి ఇంకా ఒక్క రోజే ఉన్నది ఈ సంవత్సరం పూర్తిగా కావడానికి ఇంకా కొద్ది సమయమే ఉంది ఈ సంవత్సరం మీకు సంతోషంగా గడిచిపోవాలంటే మీ పట్ల ఎవరైనా తప్పుచేసినట్లైయితే, బాధ పెట్టి నట్లఅయితే ప్రేమతో వారిని క్షమించండి ఎవ్వరి పట్లా కోపం ఉంచుకోవద్దు , ఇప్పుడి వరకు జీవితం లో జరిగిన బాధకరమైన సంఘటనలు మరచిపోయి స్వధార్ మహిళలు కొత్త జీవితానికి బాటలు వేసుకోవాలని, తన సహకారం ఎప్పుడికి ఉంటుందని ,అందరిని గౌరవిద్దాం, అందరిని ప్రేమిద్దాం, మంచిని కోరుకుందాం! అని డాక్టర్ అనితా రెడ్డి మహిళల తో అన్నారు, అనంతరం పండ్లు, స్వీట్లు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, శైలజ, అరుణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రెస్ క్లబ్ అనుబంధం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా బైరం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడి సత్యనారాయణ ఎన్నిక



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 31/అక్షరం న్యూస్:** గోదావరిఖని ప్రెస్ క్లబ్ అనుబంధంగా కొనసాగుతున్న ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికలు ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో అధ్యక్షుడు పూదరి కుమార్ సారధ్యంలో ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. సభ్యుల అభిప్రాయం మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బైరం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మామిడి సత్యనారాయణ, కోశాధికారిగా మిక్కిలి శ్రీనివాస్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా ఆవుల కృష్ణ, చందుపట్ల తిరుపతిరెడ్డి, సహాయ కార్యదర్శిగా జాన్ సుందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆకునూరి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన బహిరంగ సతీష్ కుమార్ మామిడి సత్యనారాయణ ఎన్నిక పట్ల టి యు డబ్ల్యూ జే ఐజేయు 143 పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి కోశాధికారి సిరిమల్లె మధు రాష్ట్ర నాయకులు నాయిని మధునయ్య తగరపు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ కొత్త కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దొబ్బల చంద్రశేఖర్,ఆరెల్లి కుమార్ తోపాటు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి ఎమ్మెల్యే : కూనంనేని



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్. 31/ అక్షరం టౌన్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ,కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కే. సాబీర్ పాషా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతీ జీవించాలని, కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, యువకులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ఆ దిశగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు కొత్త సంవత్సరంలో ప్రతి పేదవాడికి అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మానవత్వం చాటుకున్న తుమ్మల యుగంధర్

- బాలుడు ఖుద్దూస్ వైద్యం కోసం లక్షా యాభై వేలు సీఎం సహాయనిది నుంచి సహాయం అందించిన మంత్రి : తుమ్మల



**ఖమ్మం జిల్లా/ జడ్పి సెంటర్/ డిసెంబర్.31/ అక్షరం న్యూస్:** తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న 12సం బాలుడు ఖుద్దుస్ ను ఆదుకునేందుకు మానవత్వం చాటు కున్న తుమ్మల యుగంధర్ .ఖమ్మం నగరం ఖిల్లాకు చెందిన మహ్మాధ్ అబ్దుల్ మాలిక్ కుమారుడు మహ్మాద్ ఖుద్దూస్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆ విషయాన్ని తెలుసుకున్న జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు మహ్మాద్ అశ్రీఫ్, తుమ్మల యుగంధర్ ను సంప్రదించగా తక్షణమే స్పందించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్.ఓసి మంజూరీ చేయించి ఒక లక్ష యాభై వేల రూపాయల చెక్ ను ఆదివారం వ్యవసాయ శాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా లబ్దిదారునికి అందించడం జరిగింది.

## నూతన సంవత్సర వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

- డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జైలుకే....
- ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ట్రాఫిక్ ఎస్సై : కె.నరేష్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.31/ అక్షరం టౌన్ న్యూస్:** కొత్తగూడెం పట్టణ ప్రజలందరికీ ట్రాఫిక్ ఎస్సై కె.నరేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు, యువత, డిసెంబర్ 31 వేడుకలు శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్.31 మరియు జనవరి.01 సాయంత్రం 6 గంటల నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైయిండోవర్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యానికి దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త, పర్యవేక్షణ చేయాలని, అందరు బాధ్యతయుతంగా వ్యవహరించాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని ట్రాఫిక్ ఎస్సై నరేష్ ప్రజలకు సూచించారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్31/అక్షరం న్యూస్:** మండల పరిధిలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు. అనంతరం అయిజ మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ఆద్వర్యంలో రూపొందించిన దాదాపు 30000 క్యాలెండర్స్ ను అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు అయిజ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. అయిజ మండలం లో ప్రతి ఇంటికి సంకాపురం రాముడు అబివృద్ధి కార్యక్రమల క్యాలెండర్ పంపిణీ ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, రాముడన్న సైన్యం సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు మరియు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన చేరాలు...



**కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 31 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బెల్లం చేరాలు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటిదాకా ఇక్కడ పనిచేసిన శీలం ప్రమోద్ రెడ్డి వీఆర్ కు బదిలీ పై వెళ్లగా సీఎస్ బీ లో పనిచేస్తున్న చేరాలును ఎల్ఎండి కి వచ్చినట్లు తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ గంజాయి తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సాధిస్తామని అన్నారు..

# భారత సైనికుడికి సలాం..







- దేశ భద్రతలో 38 సంవత్సరాలు

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/డిసెంబర్ 31 (అక్షరం న్యూస్):** భారత దేశ సరిహద్దుల్లో 38 ఏండ్లుగా సైనికుడిగా సేవలు అందించి ఆదివారం పదవి విరమణ చేశారు ముచ్చర్ల గ్రామానికి చెందిన ఒలాద్రి మల్లారెడ్డి.సామాన్య రైతు కుటుంబంలో ఒలాద్రి నర్సారెడ్డి–అనసూయ దంపతులకు 12 డిసెంబర్ 1963లో జన్మించిన మల్లారెడ్డి ఇంటర్మీడియట్ పూర్తగానే 22 ఏండ్ల వయసులో బీఎస్ఎఫ్ (సరిహద్దు భద్రతా దళం)లోచేరారు.దేశ సరిహద్దు రాష్ట్రాలైన రాజస్థాన్,కశ్మీర్, గుజరాత్,పంజాబ్ రాష్ట్రాల్లో గడ్డ కట్టే చలిలో 39 ఏండ్లుగా వివిధ హెూదాల్లో సేవలందించారు.కార్గిల్ యుద్ధంలోనూ పాల్గొని ముమ్వన్నెల పతాకాన్ని రెపరెపలాడించారు.పంజాబ్ సరిహద్దుల్లో ఎస్ఐగా బాధ్యతలు నిర్వరిస్తూ ఆదివారం పదవి విరమణ పొంది సొంత గ్రామం ముచ్చర్లకు విచ్చేస్తున్నందున కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, సర్పంచ్,ఎంపీటీసీ, గ్రామస్తులు యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దేశం నాకేమిచ్చింది అని కాకుండా మా ఊరి బిడ్డ 38 ఏండ్లుగా దేశానికి రక్షణగా నిలబడ్డారని తామంతా గర్వంగా చెప్పుకునేలా మల్లారెడ్డి సేవలందించారని గ్రామస్థులు చెప్పారు.కుటుంబం,పిల్లల కంటే దేశ సేవయే గొప్పదిగా భావించారని, క్రమశిక్షణకు మారుపేరుగా, విలువలకు కట్టుబడి బాధ్యతలు నిర్వర్తించారని కొనియాడారు.

# గాండ్ల కుల సంఘ అభివృద్ధికి సహకరిస్తా...

- ఎమ్మెల్యే చింతకుంట రమణ రావు

**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 31 అక్షరం న్యూస్:** గాండ్ల కుల అభివృద్ధి కోసం అన్ని రకాలుగా సహకరిస్తానని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట రమణారావు అన్నారు, ఆదివారం రోజున సిరి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అఖిల గాండ్ల మహిళా సంఘం పెద్దపెల్లి జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే రమణారావు మాట్లాడారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గాండ్ల కులం కు చెందినవాడేనని ఆయన కూడా అనేక సందర్భాల్లో గాండ్ల కులముకు చెందన వాడేనని స్వయంగా తెలిపాడని అన్నారు, గాండ్ల కులం వారు తక్కువ సంఖ్య ఉన్నారని అనుకోవద్దని దేశవ్యాప్తంగా గార్ల కులస్తులంటే ప్రతి ఒక్కరికి తెలుసని ఆయన అన్నారు కులస్తులు పట్టుదలతో పని చేస్తారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా చిన్న స్థాయి నుండి దేశ ప్రధాని స్థాయికి ఎదిగాడని అన్నారు, పెద్దపల్లి జిల్లా మహిళా సంఘం విభాగం కోరిన విధంగా గార్ల భవనం కోసం ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉంటే తప్పనిసరిగా కేటాయిస్తానని అన్నారు కుల సంఘ భవన నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయం చేస్తారని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అఖిల గాండ్ల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బొల్లెపల్లి అన్నపూర్ణ జిల్లా అధ్యక్షురాలు వెన్నంపల్లి లక్ష్మి, జిల్లా అధ్యక్షుడు సంగేమ్ రవి, అఖిల గాండ్ల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెక్కల నగేష్, గార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీర సుందర్, జక్కం మారుతి, సదాశియ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి నరిమేటి శంకరయ్య జక్కం సత్యనారాయణ రమాదేవి జయప్రద సుజాత ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మహిళా సంఘం ప్రమాణ స్వీకారం చేశారు.



# న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా చేపట్టిన అంజనీపుత్ర రియల్ ఎస్టేట్



- అంబరాన్నంటిన సంబురాలు-అందరూ చల్లంగా ఉండాలి
- చైర్మన్ గుర్రాల శ్రీధర్

**మంచిర్యాలబ్యూరో,డిసెంబరు31,(అక్షరంన్యూస్):** నూతన సంవత్సరం యొక్క వేడుకలను శ్రీ అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దఎత్తున ఘనంగా నిర్వహించారు.ఆ క్రమంలో చూస్తే..విద్యుత్ వెలుగుల మధ్యన టపాసుల మోతలతొ యువత కేరింతల నడుమ ఆరోజు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆ ప్రోగ్రాం ప్రారంభించారు.ఆ తరుణంలో మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలలొ గల దుబ్బపల్లిలోని డైమండ్ సిటీ వేదికగా చేపట్టిన సంబంధిత కొత్త సంవత్సర సంబరాలు సరికొత్తగా అంబరాన్నంటాయి.ఆ నేపధ్యంలోనే హ్యాపీ న్యూ ఇయర్ అంటూ యావత్ అంజనీపుత్ర సంస్థ కుటుంబ సభ్యులు,అభిమానులు అపూర్వ రీతిలో డాన్సులు చేస్తూ సంతోషంగా గడిపారు.దాంతో కొత్త ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.ఆ సమయంలో బాణసంచా వెలుగుల్లో అక్కడి ప్రాంతం శోభాయమానంగా మెరిసాయి.ఆ సందర్భంగా అంజనిపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్,ఎండీ పిల్లి రవి మాట్లాడుతూ..గత ఏడాది జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుతం కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్నా కాలంలో అందరికీ కూడా అంతా మంచి మేలు జరగాలని ఆకాంక్షించారు.అయితే అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ రంగంలో ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా గొప్పపేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.కాగా జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్య క్రమాలు అంజనిపుత్ర ఆధ్వర్యంలో విస్తృతస్థాయిలా నిర్వహించు కోవడంలో ప్రతిఒక్కరి



భాగస్వామ్యం అసలు మరువలేనిదని పేర్కొన్నారు.ముఖ్యంగా 2024 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం,ఐశ్వర్యాలతో విలసిల్లాలని కోరారు.అనంతరం చైర్మెన్ గుర్రాల శ్రీధర్ కేకు కట్ చేసి అందరికీ పేరుపేరునా న్యూ ఇయర్ గ్రీటింగ్స్ శుభాకాంక్షలు తెలిపారు.ఆ కార్యక్రమంలో అంజనీపుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు,డైరెక్టర్లు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ కాలువకు నీటి విడుదల

- రైతులు ఆరు తడి పంటలు వేసుకోవాలి...
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...



**కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 31 (అక్షరం న్యూస్):** లోయర్ మానేరు డ్యాం నుండి దిగువ ఆయకట్టు పరిధిలోని పంటలకు నీటిని విడుదల చేసిన బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రైతులకు యాసంగి పంటలకు నీళ్ళు అందించటానికి మానేరు నుండి నీటిని విడుదళ చేస్తున్నామన్నారు.వరి పంట మీద ఆధారపడకుండా ఆరు తడి పంటలు వేయాలని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఆరు తడి పంటలు వేసి ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలు తీసుకోవాలని కోరారు.రైతులకు ప్రాధాన్యత ఇచ్చేవిధంగా ప్రభుత్వం ఉంటుందని ప్రజా పాలనలో ఎలాంటి నిబంధనలు లేవని, ఆరు గ్యారంటీ అప్లికేషన్ లో మీకు తెలిసిన సమాచారం ఇవ్వండి అని అన్నారు.అధికారం లోకి వచ్చిన 48 గంటల్లో రెండు గ్యారంటీలు అమలు చేసామని పేర్కొన్నారు.మహిళలకు కొత్తగా 1080 బస్సులు తీసుకొస్తున్నామన్నారు.ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటే పెద్ద మనసు చేసుకొని సహకరించాలన్నారు..ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజలు చెబితే వినే ప్రభుత్వం అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో సెక్రటేరియల్ లో పార్లమెంట్ సభ్యులు కూడా వచ్చే అవకాశం లేకుండే,ఇప్పుడు అందరికి అనుమతి ఉందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే కచ్చితంగా అమలు చేసి తీరుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల అధికారులు ఎస్ఈ కుమార్. వంశి కాళీబాస్, శ్రీనివాస్, వేణగోపాల్ అయిస్. తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదగా కలిసిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు



**మంచిర్యాలబ్యూరో,డిసెంబరు31,(అక్షరం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడు,చెన్నూరు అసెంబ్లీ నియోజక వర్గం యొక్క మాజీ శాసనసభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లాల ఓదెలు ఆయన కొడుకు నల్లాల క్రాంతి ఆ పార్టీ నాయకుడు దుర్గం నరేష్ తో కలిసి ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎట్టకేలకు ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.ఆ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆరోజు మాజీ ఎమ్మెల్యే ఓదెలు కలిసే సిఎంకు పుష్పగుచ్ఛం సమర్పించారు.దాంతో ముఖ్యమంత్రితో ఓదెలు రాజకీయంగా సుదీర్ఘంగా చర్చలు జరిపినట్లు తెలుస్తుంది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ అందజేత




**కొడకండ్ల, డిసెంబర్31(అక్షరం న్యూస్):**(కొడకండ్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ లయన్ ఎన్. వెంకటేశ్వరరావు సహకారంతో కొడకండ్ల మండలానికి బాడీ ఫ్రీజర్ అందజేయడం జరిగింది.ఈ అవకాశాన్ని అట్టి భాదితులు ఉచితంగా సద్వినియోగం చేసుకోగలరని లయన్స్ క్లబ్ మెంబర్స్ కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పేరం రాము,సెక్రటరీ దోర్నం ప్రభాకర్, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూధన్,ఉప సర్పంచ్ రమేష్, గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, క్లబ్ సభ్యులు సుంకరనేని కోటేశ్వర్, దామెర రమేష్,జ్ఞానేశ్వర చారి, పెద్దపుడి ప్రసన్న కుమార్,చెన్న ఉపేందర్,మోడపెల్లి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా న్యూ బీ సీఎం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ. ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్ కటింగ్

- నూతన సంవత్సర శుభాకాంక్షలు తోటి జర్నలిస్టులకుతెలియజేసిన ప్రెసిడెంట్ రవి కుమార్, ప్రధాన కార్యదర్శి...జీ వెంకటేశ్వర్లు




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 31 /అక్షరం న్యూస్ :** నూతన సంవత్సర "కేక్" కట్ చేసి విచ్చేసిన జర్నలిస్టులకు స్వీట్ బాక్స్, డైరీ, పెన్, అందజేశారు. అందరూ ఒకరికి ఒకరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు. పలువురు మాట్లాడుతూ.నూతన సంవత్సరం సంతోషంగా అందరూ కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రవికుమార్ ,సెక్రటరీ వెంకటేశ్వర్లు,సుధీర్ కుమార్, సాయి కౌశిక్,జీవన్ యాకూబ్ మియా,కటారి కృష్ణ, నవీన్ ,రాము,సందీప్,పుష్పగిరి పాల్గొన్నారు రాజేంద్రప్రసాద్ ,ఓ సురేష్, హనుమంతు ,శివ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సురేఖ ఎమ్మెల్యే నాగరాజులతో ఐనవోలు మల్లన్ననీ దర్శించుకున్న. ఎంపి ఆస్పిరెంట్ డాక్టర్ రామకృష్ణ

**హనుమకొండ జిల్లా/ఐనవోలు మండలం /అక్షరం న్యూస్ :** హన్మకొండ జిల్లా పరిధిలోని అయినవోలులో ఉన్నటువంటి మల్లన్న దేవస్థానాన్ని మంత్రి కొండ సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లతో వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ దర్శించుకున్నాడు. అయినవోలు దేవస్థానానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలని అభివృద్ధి చేసే దిశగా మంత్రి కొండ సురేఖ ఐనవోలు జాతరను సందర్శించారు, ఈ సందర్భంలో మంత్రి కొండ సురేఖ, కె.ఆర్ నాగరాజు లను డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశాడు ఐనవోలు గ్రామం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అక్కడికి రాగా మంత్రి కొండ సురేఖ తో మాట్లాడి తొందరలోనే దేవస్థానానికి సంబంధించి అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని అదేవిధంగా ఆరు పథకాల హామీల గురించి మాట్లాడుతూ అందరూ ఈ పథకాలని సద్వినియోగం చేసుకోవాలని కొండ సురేఖ ఐనవోలు గ్రామ ప్రజలకు చెప్పడం జరిగింది.తమకు ఓటు వేసి గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ జాతర ఏర్పాట్లు ప్రజల సౌకర్యం మేరకు ఉండాలి ఏ ఇబ్బంది రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని అని అన్నాడు. డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలవాలని మల్లన్నని వేడుకున్నాడు. అన్ని పార్లమెంట్ నియోజకవర్గల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసాడు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పులి అనిల్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, కిసాన్ సెల్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, దేవేందర్ రావు,మండలంధ్యక్షులు మహేందర్ గౌడ్, కుందుర్ వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, అదేవిధంగా జిల్లా నాయకులు భాస్కర్, పొన్నం మహేష్, మధు బండారి పాల్గొన్నారు.



# భళా గిరిజన గురుకులం బాలికలు




- రాష్ట్రస్థాయి గిరిజన గురుకుల క్రీడలలో సత్తా చాటిన భద్రాచలం విద్యార్థినీలు
- అన్ని క్రీడాంశాల్లో అగ్రస్థానం

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 31/ అక్షరం న్యూస్ : సుదిమల్లలో డిసెంబర్ 28, 29, 30, 31 వ తేదీల్లో నిర్వహించిన 7 వ రాష్ట్రస్థాయి తెలంగాణ గిరిజన గురుకుల క్రీడా పోటీల్లో భద్రాచలం గిరిజన గురుకులం విద్యార్థినిలు తమ సత్తా చాటి అన్ని క్రీడాంశాల్లో అగ్రస్థానం సాధించారు. మెగా ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. ఓవరాల్ ఛాంపియన్ షిప్ పొందారు. అండర్ 19 గేమ్స్ ఛాంపియన్ షిప్ సాధించారు. అథ్లెటిక్స్ లో ఇండివిడ్యువల్ ఛాంపియన్ షిప్, ఓవరాల్ ఛాంపియన్ షిప్ పొందారు. అండర్ - 17 అథ్లెటిక్స్ విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించారు. అండర్ 19 వాలీబాల్, కబడ్డీ పోటీలో విన్నర్స్ గా నిలిచారు. అథ్లెటిక్స్ లో 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్,4 లి 400, 4లి100 రిలే లో శ్రీ తేజ ప్రథమ స్థానాన్ని పొందింది. అండర్ 19 చెస్ లో ధనుశ్రీ విన్నర్ గా నిలిచింది. అండర్ 17 అథ్లెటిక్ విభాగంలో ఛాంపియన్ షిప్ ను పొందారు. 100, 200, 400 మీటర్ల లో లాంగ్ జంప్, హై జంప్, డిస్కు త్రో లో ప్రథమ స్థానం లభించింది. అండర్ 14 వాలీబాల్ ద్వితీయ స్థానం, చెస్ లో శ్రీజ ప్రథమ స్థానం, అండర్ 14, అండర్ 17 ఆర్చరీ విభాగంలో సుహిత, మానస, అక్షిత, శ్వేత గ్రూప్ కు ప్రథమ స్థానం లభించింది. అండర్ 14 ఆర్చరీ విభాగంలో మేఘన వైష్ణవి కీర్తి గ్రూపుకు ప్రథమ స్థానం, ద్వితీయ, తృతీయ స్థానం లభించింది. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో అన్నింట విజయ బావుటా ఎగరవేసిన భద్రాచలం గిరిజన గురుకులం బాలికలను ప్రిన్సిపాల్ ఎం. దేవదాసు అభినందించారు. తమ గురుకులంకు ఇన్ని బహుమతులు లభించటం ఆనందకరంగా ఉందని ఆయన వెల్లడించారు. గిరిజన బాలికలు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందంజలో ఉండటం ఎంతో శుభ పరిణామం అన్నారు.

## సీఐటీయూ ఆటో యూనియన్ నేత రింగు వెంకటయ్య అకాల మరణం

**భద్రాద్రికొత్తగూడెంజిల్లా /కొత్తగూడెం /డిసెంబర్ 31/అక్షరం న్యూస్ :** కొత్తగూడెం సీఐటీయూ ఆటో యూనియన్ నాయకుడు.. పండు గా పిలిచే.. కామ్రేడ్ రింగు వెంకటయ్య ఆదివారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటయ్య ఇంటి వద్దే ఉంటూ.. చికిత్స పొందుతూ ఉన్నారు. ఆరోగ్యం క్షీణంచడంతో పది రోజుల క్రితం హైదర్బాద్ కి తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ నేడు ఉదయం నిమ్స్ ఆసుపత్రిలో మరణించారు. మరణ వార్త ను విన్నాక సిఐటియు,సి. పి. ఎం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంకటయ్య మృత దేహానికి సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఎర్ర జెండా కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రింగు వెంకటయ్య స్వగృహం సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం వద్ద నేడు అంత్యక్రియల కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, భూక్యా రమేష్ పాల్గొన్నారు. పది సంవత్సరాల నుండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జరిగిన పోరాటాల్లో రాజీ లేకుండా ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర లో నిలిచిపోయారు. కామ్రేడ్ పండు సీఐటీయూ ఆటో యూనియన్ లో కార్మికుల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం కూడా కొత్తగూడెం లో జరిగిన అనేక ఆందోళన కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించినారు... ఇళ్ల స్థలాల పోరాటంలో కొత్తగూడెం పట్టణంలో ఉన్న ప్రజా సమస్యలపై జరిగిన అనేక రకాల పోరాటంలో కీలకపాత్ర పోషించారు. ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ తన ఆటో ద్వారా ప్రజలకు మైక్ ప్రచారం ద్వారా గుర్తింపు తెచ్చుకున్నారు. సిఐటియు ఆటో యూనియన్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించి అతి సమస్యలపై కార్మికుల పక్షాన ఎదురొడ్డి పోరాడిన మంచి కమ్యూనిస్టు కార్యకర్తగా గుర్తింపు పొందారు. గత ఏడాది నుండి పెరాలసిన్ స్ట్రోక్ వచ్చి.. ఇంట్లోనే ట్రీట్మెంట్ తీసుకుంటున్న కామ్రేడ్ పది రోజుల క్రితం మరింత అనారోగ్యం కృశించి పోతుంటే.. స్థానిక కొత్తగూడెం లోఉన్న డాక్టర్ ల సలహా మేరకు హైదరాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్ళి మెరుగైన వైద్యం అందించాలని చెప్పడం తో వెంటనే హైదరాబాద్ కు వెళ్ళడం జరిగింది.. కామ్రేడ్ రింగు వెంకటయ్య ఆదివారం ఉదయమే అనారోగ్యంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.



